

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290




ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 108 వెల : 4 పేజీలు : 08 ఆదివారం 16 - 08 - 2026

## దేశవ్యాప్తంగా కోటి మంది
# యువతకు ఏఐ శిక్షణ

- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్
- యువతకు మోదీ పంద్రాగస్టు కానుక
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కీలక ప్రకటన చేసిన ప్రధాని మోదీ
- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్
- 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం లక్ష్యం, క్రీడా ప్రతిభ అన్వేషణకు కొత్త పథకం
- దేశవ్యాప్తంగా కోటి మంది యువతకు ఏఐలో నైపుణ్య శిక్షణ
- సెమీకండక్టర్, అణు విద్యుత్ రంగాల్లో భారీ లక్ష్యాల నిర్దేశం



**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 15 :** దేశ యువతకు ప్రధాని నరేంద్ర మోదీ భారీ వరాలు ప్రకటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో కోటి మంది యువతకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని ఈ ప్రకటనలు చేశారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో యువతే ప్రధాన లబ్ధిదారులు, కీలక భాగస్వాములని మోదీ పేర్కొన్నారు. యువశక్తిని దేశ అభివృద్ధితో అనుసంధానించాలని పిలుపునిచ్చారు.ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో వేగంగా మార్పు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో భారత్ కొత్త టెక్నాలజీల్లో ముందంజలో ఉండాలని మోదీ తెలిపారు. రోబోటిక్స్, ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ, అంతరిక్షం, డేటా సెంటర్ల వంటి రంగాలు భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయను న్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కోటి మంది యువతకు ఏఐ నైపుణ్య శిక్ష అందించనున్నట్లు ప్రకటించారు. దేశ యువతలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా భారత్‌ను ప్రపంచ స్థాయి ఇన్నోవేషన్ హబ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఏఐ, రోబోటిక్స్, క్వాంటమ్ టెక్నాలజీ, అంతరిక్ష రంగం, డేటా సెంటర్లు వంటి అభివృద్ధి చెందు తున్న సాంకేతికతల్లో భారత్ నాయకత్వం వహించాలని అన్నారు. యూపీఐ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా - మిగతా 2 లో

## ఎర్రకోటపై తొలిసారి
# 'వందేమాతరం' ఆలాపన




- స్వాతంత్ర్య వేడుకల్లో చారిత్రక ఘట్టం
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తొలిసారిగా పూర్తి వందేమాతరం గీతాలాపన
- జాతీయ గీతంతో సమానంగా చట్టపరమైన రక్షణ కల్పిస్తూ కొత్త చట్టానికి ఆమోదం
- వందేమాతరం గీతాన్ని అవమానిస్తే కఠిన చర్యలు, జైలు శిక్ష విధించేలా నిబంధనలు

# బెంగళూరులో ఉగ్ర కుట్ర భగ్నం

- టెక్ కంపెనీ సెక్యూరిటీ గార్డ్ అరెస్ట్!
- బెంగళూరులో ఉగ్రవాద సంబంధాలపై ఓ యువకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు
- టెక్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న అసాపుల్ మాలిక్
- తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్‌తో సంబంధాలున్నట్టు వెల్లడి
- ఆఫ్ఘనిస్థాన్ వెళ్లి ఉగ్రసంస్థలో చేరేందుకు సిద్ధమైనట్టు గుర్తింపు
- ఉత్తరప్రదేశ్‌కు చెందిన మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకున్న పోలీసులు




## తెలంగాణను విధ్వంసం నుంచి
# వికాసం వైపు నడిపిస్తున్నాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య
- బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు



**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 15 :** గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు - మిగతా 2 లో

## 22ఏ పేరుతో
# భారీ దోపిడీ జరుగుతోంది



- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- నిషేధిత భూముల ముసుగులో భారీ దోపిడీ జరుగుతోందన్న బండి సంజయ్
- ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్న
- ప్రభుత్వం వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ

**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 15 :** తెలంగాణలో నిషేధిత భూముల జాబితా (22ఏ) ముసుగులో భారీ దోపిడీ సాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో - మిగతా 2 లో



## నల్గొండ నా ఊపిరి
# అభివృద్ధే నా ధ్యేయం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- నల్గొండలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోమటిరెడ్డి
- తన శ్వాస ఉన్నంత వరకు జిల్లా ప్రజల కోసమే పనిచేస్తానన్న మంత్రి
- జిల్లాలో నీటి కష్టాలు తీర్చే బాధ్యతను తాను తీసుకుంటానని వ్యాఖ్య

**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 15 :** నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో పయనింపజేసి, తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని - మిగతా 2 లో



## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు
# మన కేరాఫ్ అడ్రస్ అమరావతి

- రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్
- విజయవాడలో 80వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని తమ విధానమని మరోసారి స్పష్టీకరణ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- కులమతాలకు అతీతంగా స్వర్ణాంధ్ర సాధన కోసం పనిచేద్దామని పిలుపు

**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 15 :** కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమష్టి కృషితో స్వర్ణాంధ్రను సాధించు కుందామని రాష్ట్ర విద్య, - మిగతా 2 లో

## ప్రజాస్వామ్య విలువలకు
# పునరంకితం కావాలి



- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జగన్
- ప్రజాస్వామ్య సూత్రాలకు పునరంకితం కావాలని పిలుపు
- స్వాతంత్ర్య సమరయోధుల నుంచి స్ఫూర్తి పొందాలని సూచన
- ఉజ్వల, సమ్మిళిత భారతదేశం కోసం కృషి చేద్దామన్న మాజీ సీఎం

**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 15 :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఉదయం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఆయన - మిగతా 2 లో

## ఏటా డీఎస్సీ, యువతకు
# 20 లక్షల ఉద్యోగాలు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులు
- 2047 నాటికి స్వర్ణాంధ్ర నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడి
- ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని, యువతకు భారీగా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ
- వచ్చే ఏడాది మార్చి నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్న సీఎం
- అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించి తీరుతామన్న సీఎం చంద్రబాబు



**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 15 :** అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేస్తూ 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేశామని, ఇక వికాసం నుంచి వైభవం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తామని ఆయన పిలుపునిచ్చారు. రాజధాని అమరావతిలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు చెప్పనివాటిని కూడా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని వివరించారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 'సూపర్ సిక్స్' పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. పెన్షన్లు పెంచి పేదలకు ఆర్థిక భద్రత కల్పించామని, కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తున్నామని అన్నారు. 'స్త్రీశక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళలకు వరంగా మారిందని, అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లను విస్తరిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలోని ఉన్నత వర్గాలు అట్టడుగు వర్గాలకు చేయూతనిచ్చేలా - మిగతా 2 లో

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
ఆదివారం 16 - 08 - 2026

# సంపాదకీయం

## సంసిద్ధతే వృద్ధాప్యానికి దీర్ఘాయువు



మెసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (మిట్) 'ఏజ్‌ల్యాబ్' డైరెక్టర్ డాక్టర్ జోసెఫ్ కాఫ్లిన్... వృద్ధాప్యం, దీర్ఘాయువు గురించి ఉన్న అపోహలను పటాపంచలు చేశారు. ఎవరి సహాయమూ లేకుండా స్వతంత్రంగా జీవించడమే అసలైన దీర్ఘాయువు అని అంటున్నారు. మీ దగ్గర ఎంతుందన్నది ముఖ్యం కాదు!వయస్సు పైబడుతున్నప్పుడు డబ్బు ఆదా చేయడం, ఆర్థిక ప్రణాళికలు వేసుకోవటం పైనే ఎక్కువ దృష్టి ఉంటుంది. కానీ మనం ఉండే నివాస స్థలాన్ని బట్టి కూడా సగటు జీవితకాలంలో 9 నుండి 13 సంవత్సరాల తేడా వస్తుంది. నడవడానికి అనుకూలమైన రోడ్లు, నమ్మకమైన రవాణా సదుపాయాలు, తాజా ఆహారం, మంచి మౌలిక సదుపాయాలు కలిగి ఉండటమే మీరు ఎంతకాలం, ఎంత ఆరోగ్యంగా జీవిస్తారో నిర్ణయిస్తాయి తప్ప మీ దగ్గర ఉన్న 'పొదుపు మొత్తం' కాదు. ఒకవేళ మీ చుట్టూ ఉన్న వాతావరణం మిమ్మల్ని ఏకాకిగా మార్చితే, మీ బ్యాంక్ ఖాతాలో ఎంత డబ్బు ఉన్నప్పటికీ మీ శారీరక, మానసిక ఆరోగ్యం వేగంగా క్షీణిస్తుంది.జీవితాన్ని నేను 8,000 రోజుల చొప్పున నాలుగు భాగాలుగా చూస్తాను. 0 నుండి 21 సంవత్సరాలు (నేర్చుకునే దశ); 21 నుండి 46 (కెరీర్, కుటుంబం); 46 నుండి 65 (మధ్యవయసులో మనల్ని మనం కొత్తగా ఆవిష్కరించుకోవడం); 65 నుండి 85 పైన (చివరి దశ). ఈ చివరి దశ అనేది పూర్తి అదనపు 8,000 రోజుల ఒక కొత్త అంకం. కేవలం విహారయాత్రలకు వెళ్లడం, లేదా ఖాళీ గదికి రంగులు వేసుకోవడం లాంటి చిన్న చిన్న పనులు మిమ్మల్ని రెండు దశాబ్దాల పాటు ఉత్సాహంగా ఉంచలేవు. జీవితంలో ఈ కొత్త అధ్యాయం కోసం మీకు ఒక పక్కా ప్రణాళిక అవసరం. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థికంగా ఎలా ఉండాలో నేర్పించ డానికి సమాజం తరతరాలుగా సమయాన్ని వెచ్చించింది. కానీ ఆ ఖాళీ సమయాన్ని ఎలా గడపాలో నేర్పించడానికి మాత్రం దాదాపు సున్నా సమయాన్ని కేటాయించింది.ఫైనాన్షియల్ ప్లానర్లు మీరు వైద్య ఖర్చులను భరించ గలరా అని అడుగుతారు; కానీ నేను చాలా సరళంగా అనిపించే ఒక ప్రశ్న అడుగుతాను. ఒక వేడి వేసవి రాత్రి మీకు ఐస్‌క్రీమ్ తినాలనిపిస్తే, మీరు దాన్ని ఎలా వెళ్లి తెచ్చుకుంటారు? ఉదాహరణకు 50 ఏళ్లు పైబడిన అమె రికన్లలో 70 శాతం కంటే ఎక్కువ మంది నగర శివారు లేదా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అంటే స్వేచ్ఛగా ఎక్కడికైనా వెళ్లే శక్తిని పూర్తిగా కోల్పోవడమే. నిజమైన స్వేచ్ఛ అంటే కేవలం జీవించి ఉండటం కాదు; వేరొకరిని లిఫ్ట్ అడగాల్సిన అవసరం లేకుండా, మీకు అనిపించిన వెంటనే చిన్న చిన్న ఆనందాలను పొంద గలిగే రవాణా సౌకర్యాలు ఉండటం. ఒక చిన్న ప్రయాణం కోసం మీరు కొన్ని రోజుల ముందే ప్లాన్ చేసుకోవాల్సి వచ్చినా, లేదా బిజీగా ఉండే మీ పిల్లలపై పూర్తిగా ఆధారపడాల్సి వచ్చినా... మీరు ఇప్పటికే మీ స్వేచ్ఛను పోగొట్టుకున్నట్లే.రిటైర్మెంట్ తర్వాత గార్డెనింగ్ చేస్తాననీ లేదా గోల్ఫ్ ఆడతాననీ పరిచయస్తులు తరచూ నాతో చెబుతుంటారు. కానీ మానవ సంబంధాలు లేకుండా ఒంటరిగా కల్పించుకునే హాబీలు త్వరగా విసుగు తెప్పిస్తాయని కోవిడ్--19 లాక్‌డౌన్లు నిరూపించాయి. మీకు కేవలం ఆర్థిక ప్రణాళికలు ఉంటే సరిపోదు. ఒక మామూలు మంగళవారం ఉదయం 10:30 గంటలకు మిమ్మల్ని కలిసి లంచ్ చేయడానికి సిద్ధంగా ఉండే మనుషులతో కూడిన ఒక యాక్టివ్ 'సామాజిక పోర్ట్‌ఫోలియో' కూడా మీకు అవసరం. మీరు ఉద్యోగానికి దూరమైనప్పుడు, ప్రతిరోజూ లభించే సాధారణ సామాజిక సంబంధాలను, ఒక దినచర్యను కోల్పోతారు. మీరు వేర్వేరు తరాల ప్రజలతో ఉద్దేశపూర్వకంగా సంబంధాలను పెంచుకోకపోతే; మీకు నలుగురితో సంభాషణలు, సామాజిక భాగస్వామ్యం లేకపోతే, అత్యంత అవసరమైన సమయంలోనే మీ సామాజిక ప్రపంచం కుంచించుకుపోయి ఉంటుంది.

## ప్రజాస్వామ్య విలువలకు పునరంకితం కావాలి

**మొదటిపేజీ తరువాయి -** తన సందేశాన్ని పంచుకున్నారు. దేశ నిర్మాణానికి మూలస్తంభాలైన ప్రజాస్వామ్య సూత్రాలకు మనమందరం పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు."ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ, మన గొప్ప దేశాన్ని నిర్మిస్తున్న ప్రజాస్వామ్య విలువలకు మనల్ని మనం పునరంకితం చేసుకుందాం. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని, ఉజ్వలమైన, సమ్మిళితమైన, సుసంపన్నమైన భారతదేశం కోసం మనమందరం కృషి చేయాలి" అని జగన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని, దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. 'జై హింద్' అంటూ తన సందేశాన్ని ముగించారు.

## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది

**మొదటిపేజీ తరువాయి -** నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎలాంటి తేడా లేదని మండిపడ్డారు.రాష్ట్రంలో ఉన్న 2.77 కోట్ల ఎకరాల్లో ఏకంగా 95 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని బండి సంజయ్ నిలదీశారు. ప్రజలు కష్టపడి కొనుక్కున్న స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, ప్రభుత్వమే వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చి వేధిస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్‌మెంట్ పాత బకాయిలను ఇంకా చెల్లించకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. జెన్-జీ యువతకు స్థానం కల్పిస్తామనే కాంగ్రెస్ మాటలు నిజమైతే... వెంటనే యువకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని సవాల్ విసిరారు.

## నల్గొండ నా ఊపిరి.. అభివృద్ధే నా ధ్యేయం



**మొదటిపేజీ తరువాయి -** జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ నేల చూపిన త్యాగం, ఆత్మగౌరవం స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీకలని అభివర్ణించారు. తన శ్వాస ఉన్నంత వరకు జిల్లా ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసమే పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో సాగు, తాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 5.35 లక్షల మంది రైతులకు రూ. 715 కోట్ల రైతు భరోసా, 1.99 లక్షల మంది పింఛనుదారులకు రూ. 51.28 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 17,873 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి 4,360 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, 2.56 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు.నల్గొండ పట్టణంలో 24 గంటల మంచినీటి సరఫరా లక్ష్యంతో రూ. 83 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడమే కాకుండా, పట్టణాభివృద్ధి కోసం మరో రూ. 300 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు రూ. 20 కోట్లతో ఎన్‌ఏసీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, అమరవీరుల త్యాగాల సాక్షిగా నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లోనూ ప్రథమ స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు.

# దేశవ్యాప్తంగా కోటి మంది యువతకు ఏఐ శిక్షణ



**మొదటిపేజీ తరువాయి -** ఇప్పటికే భారత్ తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందని గుర్తుచేశారు. ఇక తదుపరి తరం కమ్యూనికేషన్ టెక్నాలజీలోనూ ముందడుగు వేయాల్సిన సమయం వచ్చిందన్నారు.తమ పిల్లలను కోచింగ్ క్లాసులకు పంపకపోతే కుటుంబానికి గౌరవం ఉండదనే భావన తల్లిదండ్రుల్లో నెలకొందని ప్రధాని వ్యాఖ్యానించారు. అయితే ఇక అలాంటి పరిస్థితి అవసరం లేదని అన్నారు. కోచింగ్ కోసం కుటుం బాలు ఖర్చు చేస్తున్న వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. అదే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు మరింత దగ్గరగా ఉండి వారి చదువు, భవిష్యత్తుపై శ్రద్ధ పెట్టవచ్చని పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్ర క్చర్‌ను, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, నిపుణుల సేవలను ఒకే వేదికపైకి తీసుకొస్తామని తెలిపారు. వీటి సమన్వయంతో యువతకు వివిధ పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించే సంపూర్ణ ఆన్‌లైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దీని ద్వారా ఖరీదైన కోచింగ్ సంస్థలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని భావిస్తున్నారు.గత దశాబ్ద కాలంలో దేశ విద్యారంగంలో చోటుచేసుకున్న మార్పులను ప్రధాని వివరించారు. 2014 తర్వాత 650 కొత్త యూనివర్సిటీలు దేశంలో ఏర్పడ్డాయని చెప్పారు. 2004-2014 మధ్యకాలంలో దేశంలో 350 కంటే తక్కువ యూనివర్సిటీలు ఉండగా, ఆ తర్వాత 10-12 ఏళ్లలోనే దాదాపు 650 కొత్త విశ్వవిద్యాలయాలు వచ్చాయని మోదీ పేర్కొన్నారు. ఇక వైద్య సీట్లు భారీగా పెరిగాయని తెలిపారు. 2014కు ముందు దేశంలో ఉన్న వైద్య విద్య సీట్ల సంఖ్యతో పోలిస్తే ప్రస్తుతం రెట్టింపుకుపైగా సీట్లు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. వైద్య విద్యకు సంబంధించి దేశంలో అవకాశాలను విస్తరిం చడంతో ఎక్కువ మంది విద్యార్థులకు వైద్య విద్య అభ్యసించే అవకా శం లభిస్తోందని మోదీ పేర్కొన్నారు. దేశంలో దశాబ్దాల తర్వాత కొత్త విద్యా విధానాన్ని తీసుకొచ్చామని ప్రధాని మోదీ అన్నారు. సుమారు 35 ఏళ్ల పాటు కొత్త విద్యా విధానం లేకపోయిందని, ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానంను తీసుకొచ్చిందని చెప్పారు. విద్యార్థుల అవసరాలు, మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దే దిశగా ఈ విధానం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భారత్ ఇప్పుడు విదేశీ యూనివర్సిటీలకు కూడా ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారు తోందని మోదీ అన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అవకాశాలు కల్పిస్తు న్నామని తెలిపారు. అంతేకాకుండా భారతీయ విద్యార్థులు దేశం విడిచి వెళ్లకుండానే విదేశీ యూనివర్సిటీల డిగ్రీలు పొందేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

# ఏటా డీఎస్సీ, యువతకు 20 లక్షల ఉద్యోగాలు

**మొదటిపేజీ తరువాయి -**

'పీ4' కార్యక్రమాన్ని ప్రారంభించామని, తద్వారా ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం కృషి చేస్తున్నామని వివరించారు.నవ్యాంధ్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఉద్ఘాటించిన సీఎం, వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. అధికారంలోకి రాగానే తొలి సంతకంతో 15,941 ఉపాధ్యాయ పోస్టులతో 'మెగా డీఎస్సీ 2025'ను పారదర్శకంగా పూర్తి చేశామని గుర్తుచేశారు. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని ఈ వేదిక నుంచి హామీ ఇచ్చారు. ఈ ఏడాది 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశామన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటికే రూ.24 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా 11 లక్షల ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ వంటి ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు.రైతన్న సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నమ్మే తమ ప్రభుత్వం, అన్నదాతలకు అండగా నిలుస్తోందని సీఎం అన్నారు. 'పీఎం-కిసాన్--అన్నదాత సుఖీభవ' కింద రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని చెప్పారు. లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని ప్రకటించారు. సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించామని, రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో తీవ్రంగా నష్టపోయిన పోలవరం ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించామని చంద్రబాబు అన్నారు. రెండేళ్లలో 89 శాతం పనులు పూర్తి చేశామని, వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. రైతుల త్యాగంతో నిర్మిస్తున్న ఈ రాజధానిలో ప్రస్తుతం రూ.50 వేల కోట్ల విలువైన పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, రెవెన్యూ సంస్కరణల ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని సీఎం చెప్పారు. అవినీతి రహిత పాలన కోసం టెక్నాలజీని వినియోగిస్తున్నామని, 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా 1100కు పైగా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని, విద్యుత్ రంగంలో సంస్కరణలతో ఛార్జీలు పెంచకుండానే ప్రజలపై భారం తగ్గించామని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని హెచ్చరించారు. అందరి కృషితో వికసిత భారత్ నిర్మాణంలో భాగమవుతూ, స్వర్ణాంధ్రను సాధిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# మనం అడ్రస్ లేనివాళ్లం కాదు మన కేరాఫ్ అడ్రస్ అమరావతి



**మొదటిపేజీ తరువాయి -** ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని మరోసారి స్పష్టం చేశారు. "ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. మనం అడ్రస్ లేని వాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి" అని ఆయన పునరుద్ఘాటించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.విద్యా వ్యవస్థలో తాము చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని గర్వంగా ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్లు, డొక్కా సీతమ్మ గారి పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేకుండా చేశామని, పాఠ్యపుస్తకాలపై కానీ, పాఠశాలల వద్ద కానీ ఎక్కడా ముఖ్యమంత్రి లేదా తన ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. చరిత్రలో తొలిసారిగా, పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫోటోలతో ప్రకటనలు ఇచ్చామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు వెల్లడించారు. లక్షలాది మంది త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని లోకేశ్ అన్నారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాశ్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను ఎగురవేయడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. తన తాత, స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద ఉన్న జిల్లాలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడం అరుదైన గౌరవమని తన వ్యక్తిగత ఆనందాన్ని పంచుకున్నారు. విజయవాడ నగరం విద్య, కళలకు నిజమైన రాజధాని అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రకోటపై తొలిసారి 'వందేమాతరం' ఆలాపన

**మొదటిపేజీ తరువాయి -**

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒక చారిత్రక, అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలో తొలిసారిగా ఎర్రకోటపై జరిగిన అధికారిక వేడుకల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పూర్తి గీతాన్ని ఆలపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో, ఆర్మీ బ్యాండ్ వందేమాతరం గీతాన్ని వాయించగా, ఆ తర్వాత యథావిధిగా జాతీయ గీతం 'జన గణ మన'ను ఆలపించారు. ఈ ఏడాది జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తి కావడం ఈ సందర్భానికి మరింత ప్రాధాన్యాన్ని చేకూర్చింది.ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట బురుజుల నుంచి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వెంటనే, 1721 ఫీల్డ్ బ్యాటరీ (సెరిమోనియల్) ఆధ్వర్యంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్‌తో 21 సార్లు గన్ సెల్యూట్ చేశారు. ఆ తర్వాత ఆర్మీ బ్యాండ్ 'వందేమాతరం' గీతాన్ని వాయించింది. అదే సమయంలో భారత వైమానిక దళానికి చెందిన రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు వేదికపై పూలవర్షం కురిపించాయి. ఒక హెలికాప్టర్‌పై త్రివర్ణ పతాకం ఉండగా, మరో హెలికాప్టర్‌పై 'వందేమాతరం' అని రాసి ఉన్న పతాకం ఎగరడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎర్రకోటపై వందేమాతరం గీతాన్ని వాయించడం ఇదే తొలిసారి" అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో స్పష్టం చేశారు.ఇటీవల జాతీయ గీతంతో సమానంగా వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. 'జాతీయ గౌరవ అవమానాల నివారణ (సవరణ) బిల్లు-2026'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొద్ది రోజుల క్రితం ఆమోదముద్ర వేశారు. ఈ కొత్త చట్టం ప్రకారం వందేమాతరం గీతాలాపనను ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నా లేదా అవమానించినా జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజు జాతినుద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ముందు, తర్వాత కూడా వందేమాతరం పూర్తి గీతాన్ని ప్రసారం చేయడం గమనార్హం. "స్వదేశీ ఉద్యమ సమయంలో వందేమాతరం గీతం ప్రజల పాటగా మారింది" అని రాష్ట్రపతి తన ప్రసంగంలో గుర్తుచేశారు. ఈ కొత్త చట్టంతో జాతీయ గేయానికి జాతీయ గీతంతో సమానమైన గౌరవం, రక్షణ లభించినట్లయింది.

# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం



**మొదటిపేజీ తరువాయి -** సాగుతున్నామని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు.32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# బెంగళూరులో ఉగ్ర కుట్ర భగ్నం



**మొదటిపేజీ తరువాయి -** బెంగళూరులో భారీ ఉగ్ర కుట్రను పోలీసులు భగ్నం చేశారు. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలపై పశ్చిమ బెంగాల్‌కు చెందిన అసాఫుల్ మాలిక్ అనే యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నగరంలోని జిగాని ప్రాంతంలో ఉన్న ఒక ప్రముఖ టెక్ కంపెనీలో అతను గత ఏడాది కాలంగా సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు.బొమ్మసంద్ర ఇండస్ట్రియల్ ఏరియా పోలీసులు సాధారణ పెట్రోలింగ్‌లో భాగంగా ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో మాలిక్ కదలికలు అనుమానాస్పదంగా కనిపించడంతో శుక్రవారం అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.అఫ్ఘనిస్థాన్‌లోని తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) హ్యాండ్లర్‌తో మాలిక్ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. త్వరలోనే అఫ్ఘనిస్థాన్‌కు వెళ్లి ఆ ఉగ్రవాద సంస్థలో చేరేందుకు అతను సిద్ధమవుతున్నట్లు వెల్లడైంది. భారత్, పాకిస్థాన్‌లలో దాడులు చేసేందుకు ప్రణాళికలు రచించడంపై వీరి మధ్య చర్చలు జరిగినట్లు అధికారులు తెలిపారు.ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన మరో ఇద్దరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి పాకిస్థానీ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఈ తాజా పరిణామంతో బెంగళూరులో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.

## జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కర్నూలు** : జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సురేష్ నాయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదాసి కురువ ఎల్లప్ప చేతుల మీదుగా జెండా ఎగురవేయడం జరిగింది సందర్భంగా ఎల్లప్ప మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటుందని అదేవిధంగా భారతదేశంలోని విభిన్న ప్రతిభవంతులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో రాణించవలసిన అవసరం ఎంతో ఉందని ఈ సందర్భంగా విభిన్న ప్రతిభవంతులకు పిలుపునివ్వడం జరిగింది పారిశ్రామికవేత్తలుగా వ్యాపారవేత్తలుగా అదేవిధంగా ఉద్యోగస్తులు గా వివిధ రంగాల్లో రాణించి ఇతరులకు ఏమాత్రం తీసుపోని విధంగా రాణించవలసిన్న అవసరం ఉందని అన్నారు అదేవిధంగా గతంలో మనకు సహాయ పరికరాలు దొరికేటివి కాదని ప్రస్తుత ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు కావలసిన అన్ని సహాయ పరికరాలు అందిస్తుందని అదేవిధంగా పించను ఇతర ఆర్థిక అవకాశాలు ఇస్తున్నందున ఈ యొక్క సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించవలసిన అవసరం ఉందని రాబోయే కాలంలో విభిన్న ప్రతిభవంతులు మాకు పింఛన్ అవసరం లేదు మేము ఇతరులతో సమానంగా బతకగలము నిరూపించాల్సిన అవసరం మన పైన ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విభిన్న ప్రతిభవంతులకు పిలుపునివ్వడం జరిగింది. అందుకే రాబోయే 2047 నాటికి పూర్తి అవయవాలు లేని వారు మాత్రమే పింఛన్ తీసుకోవాలని మిగతావారు అందరం కూడా కష్టపడి వివిధ రంగాల్లో రాణించి ప్రభుత్వానికి మనం మాకు పింఛను వద్దు అని చాటి చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఎల్లప్ప అన్నారు. వచ్చే సంవత్సరం లోపు ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలాలు కానీ, టీట్కో ఇండ్లు కానీ ప్రతి ఒక్క నియోజకవర్గంలో విభిన్న ప్రతిభవంతులందరూకి అందేటట్టుగా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం లక్ష్యంగా పెట్టుకున్నయని అన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు సురేష్ నాయుడు మాట్లాడుతూ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం విభిన్న ప్రతిభవంతులకు ఏ సమస్య వచ్చిన వేన్నంటూ ఉంటుందని ఒక్క రూపాయి తీసుకోకుండా సంగం సేవలందిస్తుందని ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు పిలుపునిచ్చారు జిల్లాలో వైకల్యం లేకుండా అనేకమంది వైకల్యం పేరుతో పింఛన్లు, ఉద్యోగాలు పొందుతున్నారని ఇలాంటివారిపై 2016 చట్టం కింద కేసు నమోదు చేసి వారిని శిక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బదిరీల సంఘం నాయకులు ప్రకాష్ కిరణ్ మాట్లాడుతూ బదిరీలకు పుట్టుకతోనే మూగ చెడు ఉన్నప్పటికీ సర్టిఫికెట్ లో 80% పర్సెంట్ ఇవ్వడం వల్ల మేము ప్రభుత్వ కల్పించే రాయితీలు కోల్పోతున్నామని అందుకే ప్రభుత్వం బదిరీలందరికీ 100% సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు అదేవిధంగా బ్యాంకు రుణాలు, మున్సిపాలిటీ పంచాయతీ రైతు బజార్ పరిధిలో ని షాపింగ్ కాంప్లెక్స్ లో, ఇంటి స్థలాల్లో మాకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని ప్రభుత్వ అధికారులు దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి మాకు మా రిజర్వేషన్ ప్రకారంగా ఈ అవకాశాలన్నీ కల్పించాలని ప్రభుత్వ అధికారులను కోరారు విభిన్న



ప్రతిభావంతుల ఉద్యోగస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే కృష్ణుడు మాట్లాడుతూ విభిన్న ప్రతిభవంతుల ఉద్యోగుల కు వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చాలా తక్కువ మంది ఉంటారు కాబట్టి ఈ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం జిల్లా అధ్యక్షులు కుమరి మద్దిలేటి ప్రధాన కార్యదర్శి మక్బూల్ బాషా జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం నగర్ కమిటీ అధ్యక్షుడు భగవంతుడు జిల్లా కోశాధికారి హుస్సేన్ కోడుమూరు మండల అధ్యక్షుడు రాజశేఖర్ ఉపాధ్యక్షులు రాందాసు సోమేశ్వరమ్మ రుబీనా రంగస్వామి శ్రీరాములు బాల మద్దిలేటి దాదాపుగా వందమంది విభిన్న ప్రతిభవంతులు పాల్గొన్నారు అని జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సురేష్ నాయుడు తెలిపారు.

# ప్రగతి పథంలో 'నగర' అడుగులు

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**కర్నూలు** : కర్నూలు నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా అడుగులు వేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శనివారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కమిషనర్ అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కర్నూలు నగరాన్ని మరింత అభివృద్ధి, పరిశుభ్రత, సుందరీకరణ దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు,



సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో అత్యుత్తమ విధులు నిర్వహించిన అధికారులు, ఉద్యోగులకు కమిషనర్ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ జునైద్, కార్యదర్శి నాగరాజు, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఆర్వోలు మంజూర్ బాష, క్రిస్టోఫర్, ఇన్‌చార్జి డీసీపీ శబ్బం శాస్త్రి, అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో జిల్లా మాస్టర్స్ క్రీడాకారుల ప్రతిభ

**7 గోల్డ్, 3 సిల్వర్, 5 బ్రాంజ్ మొత్తం 15 మెడల్స్ కైవసం**

**కర్నూలు** : నరసరావుపేటలో శనివారం నిర్వహించిన 7వ మాస్టర్ ఇంటర్ డిస్టిక్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ పోటీల్లో జిల్లా మాస్టర్ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. 65 - 69 సంవత్సరాల వయసు విభాగంలో జి గఫూర్ మియా 100, 200 మీటర్స్ ఫ్రీ స్టైల్ , 50,100,200 మీటర్స్ బటర్ఫ్లై విభాగాల్లో 5 గోల్డ్ మెడల్స్, 60-64 సంవత్సరాల వయసు విభాగంలో ఎంసివి రమణారెడ్డి 400 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో గోల్డ్, 100 మీటర్స్ ఫుల్ స్టైల్ లో సిల్వర్, 200 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో బ్రాంజ్, 50, 100 మీటర్స్ బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో




బ్రాంజ్ మెడల్స్, 35-39 సంవత్సరాల వయసు విభాగంలో పి. నాగార్జున 100 మీటర్స్ బ్రెస్ట్రోక్ విభాగంలో గోల్డ్, 100, 200 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో సిల్వర్, 50, 400 మీటర్స్ ఫ్రీ స్టైల్ విభాగంలో బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులను డి ఎస్ డి ఓ భూపతిరావు, ఆంధ్రప్రదేశ్ ఆమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ వెంకట్ రామ్, స్విమ్మింగ్ కోచ్ ఎ.నటరాజరావు, కర్నూల్ డిస్టిక్ ఆక్వాటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీలు నరసింహ ఆచారి, రామకృష్ణ యాదవ్ లు అభినందించారు.

## యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శాల ప్రారంభం



**కర్నూలు** : ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో యునైటెడ్ క్లబ్ ముందు ఉంటుందని అధ్యక్షులు భీమేశ్వర్ రెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశాలను కర్నూలు రెండవ పట్టణ సీఐ శ్రీధర్, డాక్టర్ రాజశేఖర్, డిఎస్పీ మహాబూబ్ బాష, ముఖ్య అతిథులుగా వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా యునైటెడ్ క్లబ్ అధ్యక్షులు భీమేశ్వర్ రెడ్డి కార్యదర్శి బలరాం మాట్లాడుతూ యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఉచిత వైద్య శాల సేవలు నిలిచిపోయాయని వాటిని తిరిగి నేడు పునఃప్రారంభించామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉండే ప్రజలు ఈ వైద్యశాలను ఉపయోగించుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు కోరారు. యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు వారి వినోదానికి అవసరమయ్యే కార్యక్రమాలు ఇకపై నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగానే నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాటకాన్ని ప్రదర్శించామన్నారు. ప్రజలు సెల్ఫోన్ కు దూరంగా ఉండి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు కోరారు. ఈ ఉచిత వైద్యశాలలో ఉచితంగా ఓపి మరియు వారికి అవసరమయ్యే మందులు కూడా ఉచితంగా ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమశ్వర రెడ్డి, బలరాం, డాక్టర్. రాజశేఖర్, సుదాకర్, డిఎస్పీ మహాబూబ్ బాష, సీఐ. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరుల త్యాగఫలమే మన దేశానికి స్వాతంత్ర్యం

**అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు**

**మన న్యూస్, కర్నూల్** : ఎందరో వీరుల త్యాగఫలమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు దేశ నాయకులు చేసిన కృషిని కొనియాడారు. కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితోనే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని 1942 జూన్ నెలలో మహారాష్ట్రలోని ముంబై నగరం వాగ్దా ప్రాంతంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో క్విట్ ఇండియా తీర్మానాన్ని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించగా సర్దార్ వల్లభాయి పటేల్ ఆ తీర్మానాన్ని బలపరిచారని అదే సంవత్సరం ఆగస్టు తొమ్మిదవ తేదిన జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటి క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించడ మైనదని అంతవరకూ అహింసావాద సిద్ధాంతాన్ని అమలు పరచిన కాంగ్రెస్ పార్టీ "డూ ఆర్ డై " తీర్మానంతో ఉద్యమాన్ని ఉధృతం చేసి మహాత్మా గాంధీ కి నాయకత్వ బాధ్యతలు అప్పగించిందని క్విట్ ఇండియా ఉద్యమం వల్ల బ్రిటీష్ వారికి చెమటలు పట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వకుండా ఉండలేమని తెలిసిపోయిందని బ్రిటిష్ వారు మహాత్మా గాంధీ గారిని ఎన్నో అవమానాలకు గురి చేశారని, పండిట్ జవహర్ లాల్ నెహ్రూని కొన్ని సంవత్సరాల పాటు కారాగారంలో బంధించారని సరిగ్గా ఐదు సంవత్సరాలకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని భారతీయులు కలలుగన్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15వ తేదీన సిద్ధించిందని దేశానికి స్వాతంత్ర్యం రావడానికి మూల కారణం క్విట్టిండియా ఉద్యమమే అని క్రాంతి నాయుడు గారు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగిన 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో వీరులు అమరులైనారని స్వాతంత్రం రావడానికి నాటి కాంగ్రెస్ నాయకుల క్విట్ ఇండియా ఉద్యమమే నాంది అని తెలియజేశారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు జాతీయ పతాకమును ఎగురవేసి జాతీయ గీతముతో వందన సమర్పణ గావించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర బాబు, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర ఇంచార్జి సయ్యద్ ఖాద్రి పాషా, లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ సూర్యనారాయణ, కోడుమూరు కోఆర్డినేటర్



అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ ప్రదీప్ రాయల్, జిల్లా ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, డాక్టర్ సెల్ మాజీ అధ్యక్షులు డాక్టర్ అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎం శివానంద్, కర్నూల్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బొగ్గుల హైమావతి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వషిబాష, ఎస్సీ సెల్ డబ్ల్యా సత్య రాజు, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్, సౌల్ రాజు, అబ్దుల్ హై, వార్డుల ఇన్చార్జీలు షేక్ షబ్బీర్, షేక్ జావిద్, ఐఎన్టియుసి నాయకులు రాజేంద్ర ప్రసాద్ , జేమ్స్, మహిళా కాంగ్రెస్ సలోమి, ఎల్లమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

## పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**స్వాతంత్ర సమరయోధ కుటుంబ సభ్యులకు ఘన సన్మానం**

**హాజరైన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య శాఖ మంత్రి వర్యులు టి.జి.భరత్**



**కర్నూల్** : 80వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధ వారసులకు ఘన సన్మానం చేస్తూ వారు చేసిన త్యాగాలను తలుచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని రాష్ట్ర పరిశ్ర మలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి వర్యులు టి.జి.భరత్ వ్యాఖ్యానించారు. స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో 80వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా వందనం అనంతరం స్వాతంత్రంలో పాలు పంచుకున్న సమరయోధుల వారసులను రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ స్వాతంత్ర సమరయోధంలో పాలు పంచుకొని వారి జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల వారసులను సన్మానించుకోవడం మన భాద్యత అన్నారు. వీరిని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి వర్యులు టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ దుశాలువ మరియు పూలమాలతో సన్మానించారు. అనం తరం విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,విద్యార్థులు సంఖ్యలో పాల్గొన్నారు.




## కురువ సంఘం ఆధ్వర్యంలో సంగోల్లి రాయన్న జయంతి వేడుకలు



**కర్నూలు** : స్వాతంత్ర్య సమర సమరయోధులు క్రాంతి వీర సంగోల్లి రాయన్న జయంతి వేడుకలు కర్నూలు లో కురువ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కర్నూలు నగరంలోని కురవ బాలమ్మ తోటలో నిర్వహించిన ఈవేడుకల్లో సంగోల్లి రాయన్న చిత్ర పటానికి కురువ కులపెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో కురువ కులపెద్దలు మాట్లాడుతూ సంగోల్లి రాయన్న జయంతి రోజు స్వాతంత్ర్యం రావడం మరియు ఆయన వర్ధంతి రోజున గణతంత్ర దినోత్సవం రావడం భగవత్ సంకల్పం అన్నారు. రాయన్న ను 33 సంవత్సరాల వయస్సు లోనే ఆంగ్లేయులు ఉరి తీయడం ఆయన పోరాటానికి చిహ్నం అన్నారు. ప్రస్తుతం కురువ కులస్తుల సమస్యలు కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, పరమేష్, ఎల్లప్ప, బత్తిన కిరణ్ కుమార్,సత్యనారాయణమ్మ,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ఆదిత్య పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కర్నూలు** : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కల్లూరు లోని ఆదిత్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ వాసుదేవయ్య, ఇండియన్ ఆర్మీ ఎక్స్ మేజర్ సర్వేశ్వరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసు దేవయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. స్వాతంత్ర్య సమరయో ధులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వారి లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ సందర్భంగా భారతదేశ గొప్పతనాన్ని స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనాన్ని వాసుదేవయ్య విద్యార్థులకు వివరించారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## సమరయోధులను స్మరించుకుందాం

**కర్నూలులో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేసిన**

**ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని**



**కర్నూలు** : కర్నూలు పట్టణంలోని, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ కార్యాలయం దగ్గర 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాక్టర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జీ.నాగముని జాతీయ మువ్వన్నెల జెండాను ఘనంగా ఆవిష్కరించారు. జాతీయ జెండాకు కార్యాలయ ఉద్యోగస్తులతో కలిసి గౌరవ వందనం సమర్పించి, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంతో పాటు సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈడబ్ల్యూఐడిసి కార్యాలయం ఈఈ - లక్ష్మీనారాయణ డిప్యూటీ ఈఈ-గోన.నాగరాజు, సైట్ ఇంజనీర్లు సూపర్డెంట్ వెంగన్న, ఆఫీస్ సిబ్బంది నవీన్, రవికుమార్, మాధవ్, కృష్ణ, జలీల్ భాషా, మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

## నిరాశ్రయ వసతి గృహంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రాయలసీమ శకుంతల**



**కర్నూలు** : 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి భారత స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన భరతమాత ముద్దు బిడ్డల అందరికీ కూడా జోహార్లు అర్పిస్తూ గర్వంగా జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వసతి గృహ నిర్వాహకురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ స్వదేశీ పాలన పేరుతో విదేశీయుల కనుసన్నుల్లో 65 ఏళ్లు నలిగిన నా భారతావని ముందు నీ ప్రపంచం ముందు తల ఎత్తుకునేలా చేస్తూ కోల్పోయిన మన గత వైభవాన్ని మరల పునరజీవం పరుస్తూ భారతదేశాన్ని, భారతీయతను, భారతీయ సంప్రదాయాలను దశ దిశల వ్యాపింపజేస్తూ.. మన నాయకులు మనకు ఇచ్చిన స్వతంత్రాన్ని నిర్వీర్యం పంరచ కుండా దేశం గర్వించే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరాశ్రయులు స్మార్ట్ కేర్ ఇబ్బంది పాల్గొన్నారు.

### ఉత్తమ కానిస్టేబుల్ వీరాంజనేయులు విశిష్ట ప్రశంసా పత్రం



**ఆళ్లగడ్డ** : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ శాఖలో అసాధారణ ప్రతిభ, అంకితభావంతో విధులు నిర్వహించిన సిబ్బందికి జిల్లా స్థాయిలో విశిష్ట ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రుద్రవరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పి. వీరాంజనేయులు విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, క్రమశిక్షణ మరియు ప్రజలకు అందించిన అత్యుత్తమ సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. జిల్లా కేంద్రం నంద్యాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవం ముఖ్య కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ ,జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ చేతుల మీదుగా వీరాంజనేయులు ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రుద్రవరం పోలీస్ స్టేషన్ తరఫున ఎస్.ఐ జయప్ప మరియు పోలీస్ సిబ్బంది పి. వీరాంజనేయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆయన సాధించిన ఈ గుర్తింపు పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరికీ స్ఫూర్తిదాయకమని ఎస్.ఐ పేర్కొన్నారు.

# ‘ఆర్మీ విలేజ్ కూచూరు’ దేశసేవకై ఆ ఊరి నుంచి 120 మంది సైనికులు

**దేశ సేవ చేయాలనే సంకల్పం**

**‘ఆర్మీ గ్రామం’గా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన కూచూరు**

**ఆర్మీలో చేరిన 120 మంది యువత**

**ఉద్యోగాల ఎంపికలో మొదటి ప్రాధాన్యం ఆర్మీ**

దేశ సేవ చేయాలనే సంకల్పం ఉంటే పుట్టిన ఊరు కూడా ఆ స్ఫూర్తికి నిలయంగా మారుతుంది. అలాంటి దేశభక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది మహబూబ్?నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని కూచూరు గ్రామం. ఈ గ్రామాన్ని స్థానికంగా ‘ఆర్మీ గ్రామం’గా పిలుస్తుంటారు. సుమారు 400కు పైగా కుటుంబాలు, దాదాపు 2 వేల మంది జనాభా ఉన్న ఈ గ్రామం నుంచి ఇప్పటి వరకు 120 మంది ఆర్మీలో చేరారు. ప్రస్తుతం సుమారు 90 మంది సైన్యంలో విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని యువత ఉద్యోగాల ఎంపికలో మొదటి ప్రాధాన్యంగా ఆర్మీని ఎంచుకోవడం విశేషం.యాదయ్యతో మొదలైన స్ఫూర్తి : కూచూరు గ్రామం నుంచి తొలిసారిగా కూచూరు యాదయ్య ఆర్మీలో చేరారు. 1983లో సైన్యంలో చేరిన ఆయన 15 ఏళ్ల పాటు దేశానికి సేవలందించారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసినప్పటికీ యువతకు మార్గదర్శకంగా కొనసాగుతున్నారు. ఆర్మీలో చేరిన వారికి, చేరాలని కలలు కనే యువతకు యాదయ్య ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన చూపిన బాటలోనే గ్రామానికి చెందిన పలువురు యువకులు సైన్యంలో చేరి, దేశ రక్షణలో భాగస్వాములవుతున్నారు.కూచూరు యాదయ్య కూచూరు యాదయ్య క్రమశిక్షణతో యువత కూచూరు



యువతలో క్రమ శిక్షణ, ప ట్టుదల ఎక్కువగా కనిపిస్తాయి. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతి రోజూ వ్యాయామం, వాలీబాల్ వంటి క్రీడల్లో పాల్గొంటారు. ఆర్మీ ఎంపికకు అవసరమైన శారీరక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు యువకులు రోజూ సుమారు 6 కిలోమీటర్ల మేర పరుగెడుతుంటారు. ఈ క్రమశిక్షణే వారికి సైనిక ఉద్యోగాల ఎంపికలో ఎంతో ఉపయోగపడుతోంది. ప్రతి ఏడాది గ్రామం నుంచి ఐదారు మంది యువకులు ఆర్మీకి ఎంపికవుతుండటం గ్రామ యువతలో ఉన్న సైనిక స్ఫూర్తికి నిదర్శనం.తల్లిదండ్రుల ప్రోత్సాహం : యువత ఆర్మీలో చేరేందుకు తల్లిదండ్రుల నుంచి కూడా పూర్తి ప్రోత్సాహం లభిస్తోంది. తమ పిల్లలు దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్నారని వారు గర్వంగా చెబుతున్నారు. ఉద్యోగ భద్రతతో పాటు దేశానికి సేవ చేసే అవకాశం లభిస్తుందనే ఉద్దేశంతో పిల్లలు సైన్యంలో చేరేందుకు ప్రోత్సహిస్తున్నారు.దేశభక్తి మరింత పెరుగుతుంది తాను ఆర్మీ జవానుగా 15 ఏళ్లు సేవలందించి ఉద్యోగ విరమణ పొందానని కూచూరు యాదయ్య తెలిపారు. ప్రస్తుతం యువతకు తన వంతు సహాయ, సహకారాలు



అందిస్తున్నానని చెప్పారు. సైనికుడైతే దేశభక్తి మరింత పెంపొందుతుందని, యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా దేశసేవకు పాటుపడాలని పేర్కొన్నారు.ఆర్మీ విలేజ్ కూచూరు ఆర్మీ విలేజ్ కూచూరు సదుపాయాల కోసం ఎదురు చూపులు : గ్రామం నుంచి ఇంతమంది సైనికులు దేశానికి సేవలందిస్తున్నప్పటికీ కూచూరులో యువతకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవని గ్రామస్థులు చెబుతున్నారు. తనకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారని, తన కుమారుడు ఆర్మీలో పని చేస్తుండటం గర్వంగా ఉందని కృష్ణయ్య తెలిపారు. యువత కోసం ప్రత్యేక మైదానం, శిక్షకుడిని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.దేశభక్తి, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుతున్న కూచూరు యువత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తోంది. సరైన సదుపాయాలు అందితే ఈ గ్రామం నుంచి మరింత మంది యువకులు సైన్యంలో చేరి దేశ సేవ చేసే అవకాశం ఉందని గ్రామస్థులు ఆశిస్తున్నారు.

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు 22-ఏ భూములకు విముక్తి,

**సన్న వడ్లకు బోనస్**

**22-ఏ జాబితాలోని వివాదరహిత ప్రైవేట్ భూముల తొలగింపునకు ఆదేశాలు**

**హైదరాబాద్‌లో ఈవీ ఆటోల కొనుగోలుకు రూ.1.5 లక్షల సబ్సిడీ**

**ఏడు రకాల సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటన**

**రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం**

**డిసెంబర్‌లో ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్’ నిర్వహణకు నిర్ణయం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. 22-ఏ జాబితాలోని వివాదరహిత భూములకు విముక్తి కల్పించడం, సన్నరకం వడ్లకు బోనస్ ప్రకటించడం, హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడం వంటి ప్రధాన అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.రిజిస్ట్రేషన్ల చట్టంలోని 22-ఏ నిషేధిత జాబితాలో పొరపాటున చేర్చిన, ఎలాంటి వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులను యుద్ధప్రాతిపదికన తొలగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కోర్టు కేసులు లేని ప్రభుత్వేతర భూముల రిజిస్ట్రేషన్లకు అనుమతించాలని జిల్లా కలెక్టర్లు, రిజిస్ట్రార్లకు



ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ఎవరి భూమినీ ప్రభుత్వం తీసుకోవాలని భావించడం లేదని, ఏవైనా సమస్యలుంటే తన వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వాటిపై తక్షణమే స్పందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.రైతుల ప్రయోజనం దృష్ట్యా, ఈ ఏడాది నుండి ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్నరకం వరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను (మద్దతు ధరకు అదనంగా) చెల్లించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందని వివరించారు. మరోవైపు, సివిల్ సప్లైస్ వద్ద మిగులుగా ఉన్న 17.54 లక్షల టన్నుల ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ.2,389 కనీస ధరతో ఈ-వేలం వేయాలని కేబినెట్ నిర్ణయించింది.హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చాలన్న సంకల్పంతో, రూ.200 కోట్ల కేటాయింపుతో ‘తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్’కు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కింద పాత పెట్రోల్ లేదా డీజిల్ ఆటోల స్థానంలో కొత్త ఎలక్ట్రిక్ ఆటోల కొనుగోలుకు లేదా పాత ఆటోలకు ఎలక్ట్రిక్ కిట్లను అమర్చుకోవడానికి రూ.1.5 లక్షల వరకు సబ్సిడీ అందించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా శనివారం (ఆగస్టు 15) మధ్యాహ్నం 2 గంటల నుంచి జిల్లా కేంద్రాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందని మంత్రి వెల్లడించారు. వీటితో పాటు ఏడు కొత్త యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు, మక్తల్-నారాయణపేట-కోడంగల్ ఎత్తిపోతల పథకం ఫేజ్ కు, పరిశ్రమల తరలింపు గడువును పొడిగించే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే, డిసెంబర్ 7 నుంచి 9 వరకు ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్’ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఏపీలో నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెన్షన్

**చిక్కుల్లో పడేసిన ఢిల్లీ పర్యటన**

**కడప జిల్లాకు చెందిన ముగ్గురు ప్రభుత్వ టీచర్లు సస్పెండ్**

**డీఎస్సీపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేసిన ప్రతినిధి బృందం-ఆ ప్రతినిధి బృందంలో ఉన్న ముగ్గురు ప్రభుత్వ టీచర్లు**

కడప జిల్లా విద్యాశాఖలో పెద్ద కలకలం రేగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘మెగా ఙూజ’ నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కేంద్ర విద్యాశాఖ మంత్రికి ఫిర్యాదు అందడంతో, నలుగురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు. కడప జిల్లా విద్యాశాఖ అధికారి షంసుద్దీన్ వీరిని సస్పెండ్ చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. మెగా ఙూజ ప్రక్రియలో తీవ్రమైన అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, ఇటీవల ఒక ప్రతినిధి బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర విద్యాశాఖ మంత్రిని స్వయంగా కలిసి ఫిర్యాదు చేసింది.రాజకీయ, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు కడప జిల్లాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులను, అనంతపురం జిల్లాకు చెందిన ఒక ఉపాధ్యాయుడిని జిల్లా విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారు.కడప జిల్లా వేంపల్లె మండలం రాజీవ్ నగర్ వీూూ ఉపాధ్యాయుడు ఎస్. అమరనాథ రెడ్డి, పులివెందుల మండలం అహోబిలాపురం వీూూ ఉపాధ్యాయుడు సి. వెంకటనాథ రెడ్డి, వేంపల్లె మండలం భారతి పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్. సంగమేశ్వర రెడ్డిలను ఙజూ షంషుద్దీన్ సస్పెండ్ చేశారు.వీరిలో ఎన్. సంగమేశ్వర రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఉండగా, మిగిలిన ఇద్దరూ అనుబంధ ఉపాధ్యాయ సంఘం నాయకులుగా ఉన్నారు. ఎస్. అమరనాథ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, సి. వెంకటనాథ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా, 2025 నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ౼హా=జూ ఎంపీలు, ఎమ్మెల్సీల బృందం గురువారం ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం రగులపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడైన అశోక్ కుమార్



రెడ్డిని కూడా ఇలాంటి కారణాల వల్లనే సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని ఙజూ అయూబ్ హుస్సేన్ ధృవీకరించారు.కేవలం టెస్ట్ మినహాయింపు కోసమే ప్రతిపక్ష వైఎస్సార్సీపీ నేతలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలత లిఖితపూర్వకంగా ఇచ్చిన ఉత్తర్వు వాస్తవంగా సరికాదని స్పష్టం చేశారు. సీనియర్, ఇప్పటికే సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ మినహాయింపులకు సంబంధించి మెమోరాండం సమర్పించడానికి ఉపాధ్యాయులు ఎంపీలతో కలిసి ఢిల్లీకి వెళ్లారని వారు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సమర్పించిన వాస్తవ మెమోరాండంను ట్రాక్ చేయడం ద్వారా పర్యటన, నిజమైన ఉద్దేశ్యం నిర్ధారిస్తుందని సామాజిక మాధ్యమాలలో పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా తిరంగా ర్యాలీలు పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**జాతీయ జెండాలతో విద్యార్థుల ప్రదర్శనలు**

**ప్రతి ఒక్కరూ ఇంటిపై జెండా ఎగరేయాలని పిలుపు**

పంద్రాగస్టుకు ముందురోజే రాష్ట్రంలో త్రివర్ణపతాకాలు రెపరెపలాడాయి. ప్రధాని పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అంటూ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు భారీ జాతీయ జెండాలతో ర్యాలీలు చేశారు. ప్రతి ఒక్కరూ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని పిలుపునిచ్చారు. భారత్ మాతా కీ జై నినాదాలతో హోరెత్తించారు.హర్‌ఘర్ తిరంగాలో మంత్రులు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయనగరంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. అనంతరం గజపతి నగరంలో బైక్ ర్యాలీలోనూ వారిద్దరూ పాల్గొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో 105 అడుగుల త్రివర్ణ పతాకంతో చేపట్టిన ప్రదర్శనకు మంత్రి సంధ్యారాణి హాజరయ్యారు. నంద్యాలలో మంత్రి ఫరూక్,



కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో 500 అడుగుల మువ్వన్నెల జెండాను ప్రదర్శించారు.80 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో విద్యార్థులు 300 అడుగుల త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. శ్రీసత్య సాయి జిల్లా కదిరిలో వెయ్యి అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా చీరాలలో ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అమర్తలూరులో ఎమ్మెల్యే ఆనందబాబు ఆధ్వర్యంలో 80 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేశారు. మార్కాపురం జిల్లా గిద్దలూరులో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ నుంచి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకూ ర్యాలీ సాగింది. యర్రగొండపాలెంలో 300 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు ప్రదర్శన చేపట్టారు. నెల్లూరులో వీఆర్సీ క్రీడా మైదానం నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ సాగింది.తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తిరంగా ర్యాలీ చేపట్టారు. కాకినాడలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆధ్వర్యంలో సుమారు 1,500 మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ ఆర్.ఎం. అగర్వాల్ ఆధ్వర్యంలో కాకినాడ జేఎన్టీయూ నుంచి భానుగుడి జంక్షన్ వరకు ర్యాలీ సాగింది.

# రాష్ట్రంలో 44.20 లక్షల ఓటర్లకు ఈసీ నోటీసులు

**సెప్టెంబర్ 28లోగా విచారణ**

**నోటీసులు అందుకున్న వారిచ్చే వివరణతో సంతృప్తి చెందితేనే తుది జాబితాలో ఓటు హక్కు**

**అక్టోబరు 3న విడుదల కానున్న తుది జాబితా**

రాష్ట్రంలో 44 లక్షల మంది ఓటర్లకు ఈసీ నోటీసులు జారీ చేస్తోంది. సర్‌లో భాగంగా బీఎల్‌వోలకు సమర్పించిన ఎన్యూమరేషన్ పత్రాల్లో చాలామంది ఓటర్లు తమ వివరాలను మ్యాచింగ్ చేయకుండా వదిలేశారు. మరికొందరు తప్పిదాలు, లోపాలతో కూడిన వివరాలతో మ్యాచింగ్ చేసుకున్నారు. వారందరికీ నోటీసులిస్తున్న ఈసీ వారిచ్చే ఇచ్చే వివరణతో సంతృప్తి చెందితేనే తుది జాబితాలో ఓట్లు హక్కును కల్పించనుంది.44.20 లక్షల మందికి నోటీసులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్‌లో భాగంగా ఇటీవల విడుదల చేసిన ముసాయిదా జాబితాలోని ఓటర్లలో 44.20 లక్షల మందికి ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేస్తోంది. సర్ నిబంధనల ప్రకారం ప్రస్తుత జాబితాలోని ఓటర్లు 2002 నాటి జాబితాలోని తమ పేరు లేదా తల్లిదండ్రులు, తాత, నాన్నమ్మల పేర్లు, వివరాలతో మ్యాచింగ్ చేసుకోవాలి. బీఎల్‌వోలకు సమర్పించిన ఎన్యూమరేషన్ పత్రాల్లో చాలామంది ఓటర్లు తమ



వివరాలను మ్యాచింగ్ చేయకుండా వదిలేశారు. మరికొందరు తప్పిదాలు, లోపాలతో కూడిన వివరాలతో మ్యాచింగ్ చేసుకున్నారు. ఇలాంటి వారందరికీ ఇంప్పుడు ఎన్నికల సంఘం అధికారులు నోటీసులిస్తున్నారు. వీరందరినీ సెప్టెంబరు 28లోగా విచారించనున్నారు.అధికారులు సంతృప్తి చెందితేనే వారిచ్చే వివరణలు, సమర్పించే పత్రాల పట్ల ఎన్నికల సంఘం అధికారులు సంతృప్తి చెందితే వీరి ఓట్లు అక్టోబరు 3న విడుదల కానున్న తుది జాబితాలో కొనసాగుతాయి. తిరుపతి, అనంతపురం, కడప, శ్రీసత్యసాయి, పల్నాడు జిల్లాల్లోని వారికి అత్యధికంగా నోటీసులు అందాయి. నోటీసులు జారీ అయిన 44.20 లక్షల మందిలో 36 లక్షల మంది తప్పిదాలు, లోపాలతో మ్యాచింగ్ చేసిన వారేనని ఎన్నికల సంఘం గుర్తించింది.9 రకాల తప్పిదాలు బీఎల్‌వోలకు ఓటర్లు సమర్పించిన ఎన్యూమరేషన్ పత్రాల్లో ప్రధానంగా 9 రకాల తప్పిదాలు, లోపాలను ఎన్నికల సంఘం గుర్తించింది. వయసు, పేర్లలో భారీ తేడాలను గమనించింది. తల్లిదండ్రులు, పిల్లల మధ్య వయసు తేడా 15 ఏళ్లకంటే తక్కువ, 50 ఏళ్లకంటే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది. ప్రస్తుత జాబితాలోని ఓటరు తండ్రి పేరు, 2002 నాటి జాబితాలోని ఓటరు తండ్రి పేరులో తేడాలు ఉన్నట్లు గుర్తించింది. ఒకే తల్లిదండ్రుల పేరుతో అనుసంధానమైన పిల్లల మధ్య వయసు తేడా 9 నెలల కంటే తక్కువ ఉన్నట్లు కనుగొంది. ప్రస్తుత జాబితాలోని ఓటరు పేరు, 2002 నాటి జాబితాలోని ఓటరు పేరుల్లో స్వల్ప తేడాలను గమనించింది.

# ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి మహర్దశ

**విమానాశ్రయం, రైల్వేలైన్, పారిశ్రామిక కారిడార్‌తో సరికొత్త రూపు . ఆదిలాబాద్ అభివృద్ధి దిశగా చకచకా అడుగులు . పారిశ్రామిక కారిడార్, విమానాశ్రయంతో వందలాది మందికి ఉపాధి**

**రైల్వేలైన్ నిర్మాణం దిశగా ప్రభుత్వం చర్యలు**



ఎయిర్‌పోర్టు మంజూరు, మెగా పారిశ్రామిక కారిడార్, మరోవైపు ఆర్మూర్ రైల్వేలైన్‌కు వేగంగా అడుగులు పడుతున్నాయి. మొత్తంగా ఆదిలాబాద్ జిల్లాకు మహర్దశ పట్టనుందని తెలుస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరాలు కురిపిస్తుండటంతో అనుకున్నవన్నీ పూర్తయినట్లయితే స్థానికంగా ఉన్న వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. వివిధ పరిశ్రమల అనుబంధ విభాగాలు రానుండటంతో ఆదిలాబాద్ సమగ్ర అభివృద్ధికి అడుగులు పడనున్నాయి.విమానాశ్రయ కల నెరవేరబోతోంది ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 369 ఎకరాల విశాలమైన స్థలం ఉన్నప్పటికీ విమానం ఎక్కే భాగ్యం కోసం ఎంతోమంది స్థానికులు ఎదురుచూస్తుండగా తాజాగా ఆ కల నెరవేరబోనుంది. ఐఏఎఫ్, ఏఏఐలు(ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా) సంయుక్తంగా ఏర్పాటుచేసే విమానాశ్రయం కోసం భూసేకరణ, ఇతర వ్యయాలకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో యుద్ధప్రాతిపదికన సర్వే జరుగుతోంది. విమానాశ్రయం ఏర్పాటు, పారిశ్రామికవేత్తల రాకతో స్థానికంగా పెట్టుబడులకు మరింత ఊతమివ్వనుంది. సరుకు రవాణాకు సంబంధించి కార్గో సౌకర్యంతో కొత్త కంపెనీల గోదాంల నిర్మాణం, స్టార్ హోటళ్లు, ఇతర వ్యాపారాలతోనూ స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు - రూ. 2278.14 కోట్లు భూసేకరణ - 2009.23 ఎకరాలు మెగా పారిశ్రామిక పార్క్‌తో బహుళ ప్రయోజనాలు : భోరజ్ మండలంలో ఏర్పాటవ్వబోయే మెగా పారిశ్రామిక పార్క్‌తో జిల్లా వాసులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు భారీ పరిశ్రమలు తీసుకురానున్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో భూసేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇప్పటికే ఎంపిక చేసిన భూమి వివరాలను ప్రకటించారు. రాయితీలతో కేటాయింపు ఈ స్థలాలతో స్థానికులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. కంపెనీల్లో ఉద్యోగాల కల్పన, ఇతర రీతిలో వేలాదిమంది నిరుద్యోగులకు ఇది ఉపాధి కల్పించనుంది.ఇండస్ట్రియల్ కారిడార్ లక్ష్యం - 10 వేల ఎకరాలుప్రస్తుతం ఎంపికచేసింది - 2062 ఎకరాలు అదనంగా గుర్తించింది - 1300 ఎకరాలు కల సాకారం దిశగా అడుగులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్ నగరానికి నేరుగా రైలు నడపాలని జిల్లా వాసుల చిరకాల వాంఛ. ప్రస్తుతం మహారాష్ట్ర మీదుగా తిరిగి వెళ్లాల్సి వస్తుండటంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఆదిలాబాద్ నుంచి నిర్మల్ మీదుగా ఆర్మూర్ వరకు లైన్ నిర్మించినట్లయితే అక్కడి నుంచి సికింద్రాబాద్‌కు చేరుకోవచ్చు. ఆర్మూర్ లైన్ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమవడంతో భరోసా ఏర్పడింది. ఇటీవల జిల్లా ప్రజాప్రతినిధులతో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చర్చించడం ప్రాజెక్టు వేగం మరింత పుంజుకోనుందనే ఆశలు రేకెత్తిస్తున్నాయి.రైల్వేలైన్ పొడవు - 135.50 కిలోమీటర్లు నిర్మాణ అంచనా వ్యయం - రూ. 4398.03 కోట్లు

## తెలంగాణలో ‘ఫోటో వార్’ ‘ఎక్స్’ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫైట్

**ఇరు పార్టీల మధ్య తీవ్రస్థాయికి చేరిన సోషల్ మీడియా యుద్ధం . ఒకరిపై ఒకరు మార్ఫింగ్ ఫొటోలతో ‘ఎక్స్’ వేదికగా దాడి . బీజేపీ పెట్టిన పోస్ట్‌కు బీఆర్ఎస్ కౌంటర్.. దానికి కాంగ్రెస్ ఘాటు రిప్లై . అధికారిక ఖాతాల నుంచే పోస్టులు రావడంతో వేడెక్కిన రాజకీయాలు**



తెలంగాణలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం ఇప్పుడు సోషల్ మీడియాలో “ఫోటో వార్” రూపం తీసుకుంది. ‘ఎక్స్’ వేదికగా ఇరు పార్టీల అధికారిక ఖాతాల నుంచే ఎడిట్ చేసిన ఫొటోలతో ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో దాడి చేసుకుంటుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ ఫొటోల యుద్ధానికి తెలంగాణ బీజేపీ పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్ట్ కారణమైంది. “వన్ టీమ్, వన్ మిషన్ - వికసిత్ తెలంగాణ” అనే క్యాప్షన్‌తో బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి నేతల గ్రూప్ ఫొటోను బీజేపీ పోస్ట్ చేసింది. దీనిపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం.. ఆ ఫొటోలో సీఎం రేవంత్ రెడ్డిని చేర్చి “అసలు వ్యక్తిని మర్చిపోయారేంటి” అంటూ వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. రేవంత్ రెడ్డి, బీజేపీ ఒక్కటేనని చెప్పే ప్రయత్నం చేసింది.

## జగన్ పర్యటనలో హల్‌చల్ వైసీపీ నేతలపై కేసులు

**జగన్ కర్నూలు పర్యటనలో గందరగోళం . నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసానిపైనా కేసు**

**పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 నిబంధనల ఉల్లంఘన . వీడియో ఫుటేజీల ఆధారంగా నిందితుల గుర్తింపు**




వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి ఆందోళనలు చేపట్టిన పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వీరిలో నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి కూడా ఉన్నారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు ఈ మేరకు చర్యలు చేపట్టారు.జగన్ పర్యటన నేపథ్యంలో నగరంలో పోలీసు యాక్ట్ సెక్షన్ 30 అమల్లో ఉన్నప్పటికీ, వైసీపీ శ్రేణులు నిబంధనలకు విరుద్ధంగా భారీ ర్యాలీలు, రోడ్‌షోలు, బహిరంగ సభలు నిర్వహించారు. ఈ నిబంధనల అతిక్రమణపై స్పందించిన పోలీసులు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. అలాగే, పర్యటనలో భాగంగా దిష్టిబొమ్మను దహనం చేసిన వైసీపీ నేత సుభాష్ చంద్రబోస్ సహా ఆయన అనుచరులపై కూడా కేసు నమోదైంది.వీటితో పాటు, “గంగమ్మ జాతర” ప్లకార్డులను ప్రదర్శించిన కొందరు కార్యకర్తలను కూడా ఈ కేసుల్లో చేర్చారు. పర్యటనకు సంబంధించిన వీడియోలు, సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన మరికొంత మందిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఈ పరిణామాలు స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

## పెమ్మసాని ఫోటో మార్ఫింగ్ కేసు అంబటి రాంబాబుకు నోటీసులివ్వాలన్న హైకోర్టు

**వైసీపీ నేతకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని పోలీసులకు సూచన**

**బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) కింద నోటీసు జారీ చేయాలన్న న్యాయస్థానం**

**కేసు కొట్టివేయాలంటూ అంబటి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు**



కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ఫొటోను మార్ఫింగ్ ఆరోపణలపై నమోదైన కేసులో వైఎస్సార్సీపీ నేత అంబటి రాంబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) కింద అంబటికి నోటీసులు ఇచ్చి, ఆయన నుంచి వివరణ తీసుకోవాలని గుంటూరు అరుండల్‌పేట పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది.పెమ్మసాని చంద్రశేఖర్ ఫొటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడం ద్వారా ఆయన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించారని ఆరోపిస్తూ టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు.అయితే, తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ అంబటి రాంబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఇదే అంశంపై సీఐడీ పోలీసులు మరో ఫిర్యాదు ఆధారంగా ఇప్పటికే ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఒకే ఘటనపై రెండు ఎఫ్ఐఆర్‌లు చెల్లవని ఆయన తన పిటిషన్‌లో వాదించారు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణ రావు, పోలీసులకు పై విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న పిల్లి మాణిక్యాలరావుకు కూడా నోటీసులు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం, తదుపరి విచారణలో భాగంగా పోలీసులు అంబటి నుంచి వివరణ తీసుకోనున్నారు.

## తినే ఆహారమే కాదు ఈ అలవాట్లు కూడా పురుషులలో

## ,, స్పెర్మ్ కౌంట్ తగ్గించేస్తాయట.. తస్మాత్ జాగ్రత్త సుమా..




తినే ఆహారానికి, స్పెర్మ్ కౌంట్ కి మధ్య సంబంధం ఉందా? అంటే అవును అని చెప్పాలి. ఈ రెండిటికి మధ్య సంబంధం తప్పకుండా ఉంది. సరైన ఆహారం తినకపోయినా, తప్పుడు ఆహారాలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక పురుషులు లైంగిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి ఏమి తినాలో? ఏమి తినకూడదో డాక్టర్ సుదీప్ సమంత్ చెప్పిన విషయాలను గురించి ఈ రోజు తెలుసుకుందాం.. స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి లేదా పెంచడానికి మొదటి నియమం సరైన జీవనశైలి. అంటే ఏడు నుంచి ఎనిమిది గంటలు గాఢంగా నిద్రపోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. పురుషుడు ఎంత చురుగ్గా ఉంటే.. అతని స్పెర్మ్ కౌంట్ అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం మద్యం స్పెర్మ్ కౌంట్ కి అతి పెద్ద విలన్. అధికంగా మద్యం సేవించడం వల్ల స్పెర్మ్ కౌంట్ ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే మద్యం తాగడం మాత్రమే కాదు అతిగా ధూమపానం చేయడం వల్ల కూడా స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. చిప్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తినేవారిలో వీర్యకణాల సంఖ్య వేగంగా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

**లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే వెంటనే ఈ అలవాట్లకు స్వస్తి చెప్పండి**

స్పెర్మ్ కౌంట్‌ను ఎలా నిర్వహించాలంటేజ ఉ

ఉదయాన్నే నిద్ర లేచి తేలికపాటి వ్యాయామం చేయండి. రోజూ జిమ్‌కి వెళ్తే చాలా మంచిది. రోజంతా చురుకుగా, ప్రశాంతంగా గడపండి.

తినే ఆహారంలో పుష్కలంగా కూరగాయలు చేర్చుకోండి. రోజుకు కనీసం ఒక పండు తినండి. మీరు పుచ్చకాయ, ఆపిల్, జామ తినవచ్చు.

ఒత్తిడిని తగ్గించుకోండి. మొబైల్ వాడకాన్ని తగ్గించండి.

మానసికంగా ప్రశాంతంగా ఉండేలా పుస్తకాలు చదవండి . సినిమాలు చూడండి.

మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

## రాగిజావ రోజూ తాగుతున్నారా లాభాలు సరే నష్టాలు తెలిస్తే..



ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటీ పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## దీనిని ఎడారి రాజు అని అంటారు.. ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి.. ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు  పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..  గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే..  పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.సమృద్ధిగా యాంటీ ఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి



బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది.  ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## పరగడుపున మునగాకు నీటిని తాగితే ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

## ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే ఏం జరుగుతుంది ఈ విషయం తెలియకపోతే ప్రమాదమే



వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హెూల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హెూల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది. ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# లక్ష రూపాయల జీతం అయినా ఇల్లు కొనలేని దుస్థితి

**కలగా మిగిలిపోతున్న మధ్యతరగతి ప్రజల సొంతింటి ఆశలు**



భారతదేశంలో నెలకు రూ. 1.5 లక్షలు సంపాదిస్తూ.. ఆర్థికంగా ఎగువ మధ్యతరగతి వర్గానికి చెందిన భార్యాభర్తలు కూడా ప్రధాన నగరాల్లో ఒక చిన్న ఇల్లు కొనుగోలు చేయలేని విచిత్రమైన, ఆందోళనకరమైన పరిస్థితి ఏర్పడింది. గృహ ధరల విపరీతమైన పెరుగుదల, వేతనాల మందగమనం మధ్య ఉన్న వ్యత్యాసం కారణంగా పట్టణ భారతదేశంలో సొంత ఇల్లు అనేది క్రమంగా మధ్యతరగతి అందుబాటు పరిధి దాటిపోతోందని పరిశ్రమ నిపుణులు, మార్కెట్ డేటా హెచ్చరిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం.. ప్రధాన నగరాల్లో ఒక సాధారణ 1-దీఎఖ ఫ్లాట్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. నోయిడాలోని సెక్టార్ 19, గురుగ్రామ్‌లోని శాంతి నగర్‌లలో 1-దీఎఖ ధర దాదాపు రూ. 2 కోట్లుగా ఉంది. బెంగళూరులోని వైట్‌ఫీల్డ్‌లో రూ. 1.55 కోట్లు, ముంబైలోని బాంద్రా వెస్ట్‌లో ఏకంగా రూ. 2.84 కోట్లకు ఈ ధరలు చేరాయి. నలుగురు సభ్యులున్న కుటుంబానికి 1- ఇల్లు సరిపోకపోవడం ఒకెత్తయితే.. ఆ 1-ని కూడా కొనుగోలు చేయలేని స్థాయికి ధరలు చేరడం మధ్యతరగతి పడుతున్న పాట్లను స్పష్టం చేస్తోంది. బెంగళూరు వాసులకు బిగ్ అలర్ట్.. అక్టోబర్ నుంచి జనవరి వరకు ట్రాఫిక్ కష్టాలు షురూ.. కారణం ఏంటంటే.. రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ 'నైట్ ఫ్రాంక్' అంచనా ప్రకారం.. పట్టణ భారతదేశంలో ప్రస్తుతం సుమారు 10 మిలియన్ల సరసమైన గృహాల కొరత ఉంది. జీతాల పెరుగుదల నెమ్మదిగా సాగుతుండగా.. నివాస గృహాల ధరలు శరవేగంగా పెరుగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేషనల్ హౌసింగ్ బ్యాంక్ సూచీలు స్పష్టం చేస్తున్నాయి. బెంగళూరు రియల్ ఎస్టేట్.. ఐదేళ్లలో ఇల్లు కట్టకపోతే ప్లాట్లు వెనక్కి.. కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం.. గ్రాంట్ థోర్న్టన్ భారత్ పార్టనర్ చేతన్ చిద్రా విశ్లేషిస్తూ.. ప్రస్తుత ఆస్తి ధరల వద్ద, ముఖ్యంగా ఎన్సీఆర్ మార్కెట్లలో సొంత ఇల్లు కొనుగోలు చేయడం చాలా మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు లేకుండా పోతోంది. కొనుగోలుదారుడి ఆదాయానికి, రుణం పొందే అర్హతకు మధ్య అంతరం భారీగా పెరిగింది" అని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ పెరిగిన బంగారం ధర.. తులం ఎంతంటే. ఫోర్టీసియా రియల్టీ బీడీఎం కేశవ్ మంగ్లా తెలిపిన లెక్కల ప్రకారం.. రూ. 1 కోటి విలువైన (చదరపు అడుగుకు రూ. 10,000) సాధారణ ఫ్లాట్‌ను 20% డౌన్ పేమెంట్ చేసి, మిగిలిన 80% రుణం (రూ. 80 లక్షలు) తీసుకుంటే, 20 ఏళ్లకు 7.5%-8% వడ్డీ రేటు ప్రకారం నెలవారీ ఈఎంఐ రూ. 64,500 నుంచి రూ. 66,900 వరకు ఉంటుంది. బ్యాంకుల నియమం ప్రకారం ఈఎంఐ ఆదాయంలో 35% మాత్రమే ఉండాలి అంటే ఆ కుటుంబ నెలవారీ నికర ఆదాయం రూ. 1.85 లక్షల నుంచి రూ. 1.91 లక్షలు ఉండాలి. కానీ నోయిడా, ముంబై, బెంగళూరు, గురుగ్రామ్‌లలో ఒక చిన్న ఇంటి ధర రూ. 1.5 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు ఉంటోంది. నెలకు రూ. 1.5 లక్షలు సంపాదించే కుటుంబానికి స్కూల్ ఫీజులు, కిరాణా, వైద్య ఖర్చులు పోనూ రూ. 60,000 పైగా ఈఎంఐ చెల్లించడం కష్టసాధ్యంగా మారింది. మరోవైపు బిల్డర్లు సరసమైన గృహాల నిర్మాణాన్నే నిలిపివేస్తున్నారు. 'అనరాక్' డేటా ప్రకారం.. 2020లో ప్రారంభమైన కొత్త గృహాలలో రూ. 40 లక్షలలోపు ఇళ్ల వాటా 30% ఉండగా.. 2025 నాటికి అది 14 శాతానికి పడిపోయింది. రూ. 40-80 లక్షల విభాగం కూడా 40% నుండి 20%కి క్షీణించింది. అదే సమయంలో రూ. 2.5 కోట్లకు పైబడిన లగ్జరీ ఇళ్ల నిర్మాణం 3% నుంచి 20%కి పెరిగింది. భూమి, నిర్మాణం, ఫైనాన్సింగ్ వ్యయాలు పెరగడంతో చౌక ఇళ్ల నిర్మాణం వాణిజ్యపరంగా లాభదాయకం కాదని డెవలపర్లు పేర్కొంటున్నారు. అధికారికంగా రూ. 45 లక్షల లోపు ఉన్న ఇంటిని 'సరసమైన గృహం'గా పరిగణిస్తుండగా, ఆ ధర పరిమితిని రూ. 1 కోటికి పెంచాలని పరిశ్రమ వర్గాలు ఒత్తిడి తెస్తున్నాయి. అయితే "నిర్వచనాన్ని మార్చినంత మాత్రాన, ఆ ఇల్లు కొనుగోలుదారుడికి చౌకగా మారదు" అని చిద్రా నిర్మొహమాటంగా స్పష్టం చేశారు గుడ్ న్యూస్.. తెలుగు రాష్ట్రాల్లో తగ్గిన బంగారం ధర.. తీర్థ్ రియల్టీస్ డైరెక్టర్ విజయ్ రౌండల్ ప్రకారం.. ఈ సమస్యకు పరిష్కారంగా నగరాల సరిహద్దులు దాటి నూతన సబర్బన్ నివాస ప్రాంతాల విస్తరణ జరగాలి. అయితే మెట్రోలు, మెరుగైన రహదారులు వంటి మౌలిక సదుపాయాలు లేకుండా కేవలం నగరానికి దూరంగా చౌకగా ఇల్లు దొరికినప్పటికీ, రోజువారీ ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులు పెరిగి కుటుంబాలకు మరింత భారమవుతుందని ఆయన తెలిపారు. సరైన జోక్యం చేసుకోకపోతే 2030 నాటికి గృహాల కొరత 30 మిలియన్లకు పెరిగే ప్రమాదం ఉందని నైట్ ఫ్రాంక్ హెచ్చరిస్తోంది. నెలకు లక్ష కంటే తక్కువ సంపాదించే వారికి పట్టణాల్లో సొంత ఇల్లు ఒక అసాధ్యమైన కలగానే మిగిలిపోయే ముప్పు పొంచి ఉంది.

# దేశంలో అత్యంత సంపన్న కుటుంబాలు 300 అందులో వారిదే అగ్రస్థానం



దేశంలో సంపన్న కుటుంబాలు పెరుగుతున్నాయి. గత రెంగడు సంవత్సరాల్లో ధనవంత కుటుంబాల ఆదాయం భారీగా పెరిగింది. 300 అత్యంత విలువైన వ్యాపార కుటుంబాల ఇన్ కమ్ భారీ స్థాయికి చేరింది. వారి రోజుకు సగటున రూ.4,076 కోట్లు సంపాదిస్తున్నారు. గత రెండేళ్లలో వీరంతా రూ.30 లక్షల కోట్లు సంపాదించారు. దీంతో వారి సంపద రూ. రూ.138 లక్షల కోట్లకు చేరింది. ఇందుకు సంబంధించి 2026 బార్‌క్లేస్ ప్రైవేట్ క్లయింట్స్ హురున్ ఇండియా మోస్ట్ వాల్యుబుల్ ఫ్యామిలీ బిజినెసెస్ లిస్ట్ విడుదల చేసింది. నెదర్లాండ్స్, సౌదీ అరేబియా, స్విట్జర్లాండ్, పోలండ్ వంటి దేశాల జీడీపీ విలువ కంటే వీరి మొత్తం సంపద ఎక్కువని తెలుస్తోంది. స్టాక్ మార్కెట్లు నష్టాలను చవిచూసినా ఈ కుటుంబాల సంపద మాత్రం 27.5% పెరిగింది.దేశంలో ముఖేశ్ అంబానీ ఫ్యామిలీ సంపదలో తొలి స్థానంలో కొనసాగుతోంది. వీరి కుటుంబ సంపద విలు గత సంవత్సరం కాలంగా 8.5 శాతం తగ్గినా.. రూ.25,82 లక్షల కోట్లుగా ఉంది. కుమార్ మంగళ బిర్లా కుటుంబం రూ.8.14 లక్షల కోట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. 300 సంపన్న కుటుంబాలు 54 లక్షల మందికి ఉద్యోగం కల్పించారు. ఈ కుటుంబాలు ట్యాక్స్ రూపంలో ఇవి రూ.1.9 లక్షల కోట్లు కట్టాయి. ఇది దేశ కార్పొరేట్ ట్యాక్స్ కలెక్షన్లలో 17 శాతానికి సమానంగా ఉంది. ఈ 300 సంపన్న కుటుంబాల జాబితాలో డాక్టర్ రెడ్డీస్ కుటుంబం రూ.1,13,300 కోట్ల సంపదతో 24వ స్థానంలో నిలిచింది తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే. ఈ సంవత్సరం విడిగా తొలి తరం కుటుంబ వ్యాపారాలకు చెందిన 100 ర్యాంకులతో జాబితా విడుదల చేశారు. వీరి మొత్తం సంపద రూ.77.8 లక్షల కోట్లుగా ఉన్నట్లు వివరించారు. మొత్తం కలిపితే దేశంలో 400 అత్యంత సంపన్న కుటుంబాలు ఉన్నట్లు లెక్క. వీరి సంపద విలువ రూ. రూ.215.8 లక్షల కోట్లు ఉంటుంది. తొలి తరం విభాగంలో గౌతమ్ అదానీ కుటుంబం రూ.19.6 లక్షల కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. సునీల్ భారతీ మిత్తల్ రూ.12.1 లక్షల కోట్లతో రెండో స్థానంలో ఉండగా.. దిలీప్ సంఘ్వి రూ.4.55 లక్షల కోట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. పూనావాలా రూ.2.98 లక్షల కోట్లతో నాల్గో స్థానం, దమానీ రూ.2.86 లక్షల కోట్లతో ఐదో స్థానంలో ఉన్నారు. హైదరాబాద్‌లో దిగ్గజ కంపెనీలు 9 ఉండగా, 15 తొలి తరం కంపెనీలు జాబితాలో చోటు దక్కించుకున్నాయి. తొలి తరం కంపెనీల్లో ముంబయిలో 24, ఢిల్లీలో 18 చొప్పున ఉన్నాయి. మహిళలు కూడా సంపన్న కుటుంబాలకు నాయకత్వం వహిస్తున్నారు. లిస్ట్ లో 18 కంపెనీల పగ్గాలు మహిళల చేతుల్లోనే ఉన్నాయి. అత్యంత విలువైన మహిళా నాయకత్వ కంపెనీగా హిందుస్థాన్ జింక్ నిలిచింది. ప్రియా అగర్వాల్ హెబ్బర్ ఆధ్వర్యంలోని ఈ కంపెనీ విలువ రూ.4.45 లక్షల కోట్లుగా ఉంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# గుడ్ న్యూస్ ఆటోలు కొనుగోలు చేసేవారికి రూ.1.50 లక్షల సబ్సిడీ



ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసేవారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేస్తే రూ.1.5 లక్షల సబ్సిడీ ఇస్తామని ప్రకటించింది. హైదరాబాద్ ను గ్రీన్ సిటీగా మార్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిదిం. హైదరాబాద్ లో పెట్రోల్, డీజిల్ ఆటోలను క్రమంగా తగ్గించాలని రాష్ట్ర సర్కార్ టార్గెట్ గా పెట్టుకుంది. అదే సమయంలో ఎలక్ట్రిక్ ఆటోలను క్రమంగా పెంచాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది. తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీం కింద భాగ్యనగరంలోని 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రూ.200 కోట్లను కేటాయించారు. ఈ పథకంలో భాగంగా అర్హత కలిగిన ఆటో డ్రైవర్లకు గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథంలో ఆటో డ్రైవర్లకు రెండు విధాలుగా ప్రయోజనం పొందే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటికే ఉన్న పాత పెట్రోల్ లేదా డీజిల్ ఆటోకు అర్హత కలిగిన ఎలక్ట్రిక్ కిట్‌ను అమర్చుకుని దానిని ఈవీగా మార్చుకోవచ్చని చెబుతున్నారు. లేదా పాత ఆటో స్థానంలో కొత్త ఎలక్ట్రిక్ ఆటోను కొనుగోలు చేసుకోవచ్చని వివరిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ ఇస్తుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా ఇప్పటికే తెలంగాణ ఈవీ విధానంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు రద్దు చేశారు. తాజాగా సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టారు. లక్ష రూపాయల జీతం.. అయినా ఇల్లు కొనలేని దుస్థితి.. కలగా మిగిలిపోతున్న మధ్యతరగతి ప్రజల సొంతింటి ఆశలు.. ఆర్టీసీలో కూడా ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను క్రమంగా పెంచుతున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. సిటీ బస్సుల్లో కూడా ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. భవిష్యత్తులో ఆర్టీసీలో మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. తెలంగాణే కాకుండా మిగతా రాష్ట్రాలు కూడా కాలుష్యం తగ్గించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఢిల్లీ, గోవా ప్రభుత్వాలు ఇందుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నాయి. కేంద్రం కూడా ఎలక్ట్రిక్ వెహికిల్స్ ను ప్రోహిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ౹ావీ జు ఐతీఅజవ పథకాన్ని గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిని 2028 వరకు పొడిగించింది. ఈ పథంలో భాగంగా ఎలక్ట్రిక్ టూ వీలర్లకు సబ్సిడీ మొత్తాన్ని రూ. 1772 కోట్ల నుంచి రూ. 2767 కోట్లకు పెంచింది. సబ్సిడీకి అర్హత పొందే వాహనాల సంఖ్యను కూడా భారీగా పెంచింది. ఇంకా గరిష్ఠంగా ఒక్కో వాహనానికి రూ. 5 వేల సబ్సిడీ లభించనుంది.గోవా ప్రభుత్వం లైసెన్స్ పొందిన బైక్ టాక్సీ, ఆటో డ్రైవర్లు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే 50 శాతం వరకు రాయితీ ఇవ్వాలని భావిస్తోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుంతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# మూడోసారి అదృష్టం కలిసొస్తుందా టాటా సన్స్ చైర్మన్ పీఠంపై నోయెల్ టాటా పేరు మళ్లీ తెరపైకి



భారతీయ వ్యాపార రంగానికి దిశానిర్దేశం చేసే టాటా సామ్రాజ్యంలో ఒకప్పుడు ప్రచారానికి దూరంగా.. తెరవెనుక కీలక పాత్ర పోషించిన నోయెల్ టాటా, నేడు అత్యంత ప్రభావవంతమైన స్థానానికి చేరుకున్నారు. ఒకప్పుడు టాటా సన్స్ ఛైర్మన్ పదవికి రెండుసార్లు పరిశీలనకు వచ్చి దూరమైన ఆయన.. ఇప్పుడు గ్రూప్ తదుపరి ఛైర్మన్ ఎవరనేది నిర్ణయించడంతో పాటు, బహుళ బిలియన్ డాలర్ల టాటా గ్రూప్ భవిష్యత్ దిశను నిర్దేశించే ప్రధాన కేంద్రబిందువుగా అవతరించారు.2012లో రతన్ టాటా రిటైర్మెంట్ సమయంలో నోయెల్ పేరు ఛైర్మన్ రేసులో విపరీతంగా వినిపించినప్పటికీ.. బోర్డు ఊహించని రీతిలో సైరస్ మిస్త్రీని ఎంచుకుంది. ఆ తర్వాత 2016లో సైరస్ మిస్త్రీని నాటకీయ పరిణామాల మధ్య తొలగించినప్పుడు.. తాత్కాలిక ఛైర్మన్‌గా రతన్ టాటా తిరిగి వచ్చారు. ఆ తరుణంలోనూ నోయెల్ పేరు మళ్లీ తెరపైకి వచ్చినప్పటికీ, చివరికి టీసీఎస్ అధిపతి ఎన్. చంద్రశేఖరన్ వైపు మొగ్గు చూపారు. అలా రెండుసార్లు అగ్రపదవి చేజారినప్పటికీ.. నోయెల్ నిరాశ చెందకుండా తన కార్పొరేట్ ప్రయాణాన్ని నిశ్శబ్దంగా కొనసాగించారు. టాటా సన్స్ తర్వాతి ఛైర్మన్ ఎవరు.. ఎవరీ టీవీ నరేంద్రన్. నోయెల్ టాటా శైలి రతన్ టాటా లాగా పబ్లిక్ ప్రదర్శనలు, భారీ ప్రకటనలకు వేదిక కాలేదు. ఆయన ఎప్పుడూ ఫలితాలకే ప్రాధాన్యతనిచ్చారు. 1999లో టాటా గ్రూప్ రిటైల్ విభాగం 'ట్రెంట్' బాధ్యతలు స్వీకరించిన నోయెల్, 'వెస్ట్‌సైడ్' బ్రాండ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. అనంతరం అతితక్కువ సమయంలోనే అత్యంత విజయవంతమైన రీటైల్ విప్లవంగా మారిన 'జూడియో'విస్తరణ వెనుక ఆయన నిశ్శబ్ద వ్యూహాలే ఉన్నాయి. అలాగే టాటా ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆయన హయాంలో కంపెనీ టర్నోవర్ ౷500 మిలియన్ల నుండి ఏకంగా ౷3 బిలియన్లకు పైగా పెరిగింది. వోల్టాస్, టాటా స్టీల్, టైటాన్ వంటి బోర్డుల్లో సుదీర్ఘ అనుభవం ఆయనకు వివిధ రంగాలపై పూర్తి పట్టు సాధించేలా చేసింది. చంద్రశేఖరన్ రాజీనామా.. టాటా గ్రూప్ కొత్త వారసుడిని వణికిస్తున్న ఎన్నో సవాళ్లు.. ముఖ్యంగా ఆ ఒక్కటే.. అయితే, 2024 అక్టోబర్‌లో రతన్ టాటా మరణం ఈ వ్యాపార కుటుంబ చరిత్రలోనే అతిపెద్ద మలుపుగా మారింది. రతన్ టాటా నిష్క్రమణ తర్వాత, టాటా సన్స్‌లో ఏకంగా 66 శాతం మెజారిటీ వాటా ఉన్న శక్తివంతమైన 'టాటా ట్రస్ట్స్' ఛైర్మన్‌గా నోయెల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ వెంటనే అక్టోబర్ 2024లో ఆయన టాటా సన్స్ బోర్డులో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా చేరారు. ఒకప్పుడు హోల్డింగ్ కంపెనీ కి ఛైర్మన్ రేసులో ఉన్న వ్యక్తి.. ఇప్పుడు ఆ హోల్డింగ్ కంపెనీని శాసించే మెజారిటీ వాటా దారుల అధిపతిగా మారడం విశేషం. చంద్రశేఖరన్ రాజీనామా.. టాటా గ్రూప్ కొత్త వారసుడిని వణికిస్తున్న ఎన్నో సవాళ్లు.. ముఖ్యంగా ఆ ఒక్కటే.. ప్రస్తుత ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ పదవీకాలం ముగింపునకు రానుండటంతో.. టాటా గ్రూప్‌కు తదుపరి నాయకుడిని ఎంచుకునే కీలక బాధ్యత నోయెల్ టాటా నేతృత్వంలోని బోర్డు మరియు టాటా ట్రస్ట్స్ చేతుల్లోనే ఉంది. గతేడాది ప్రపంచవ్యాప్తంగా ౷180 బిలియన్లకు పైగా ఆదాయాన్ని ఆర్జించి, 10 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్న ఈ అతిపెద్ద నెట్‌వర్క్‌ను ముందుండి నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడమే కాకుండా, టాటా సన్స్‌ను పబ్లిక్ లిస్టింగ్ చేయాలా వద్దా అనే సున్నితమైన అంశాన్ని తేల్చడం నోయెల్ ముందున్న ప్రధాన సవాలు. దశాబ్దాలుగా ప్రచారానికి దూరంగా ఉంటూ తన సామర్థ్యాన్ని నిరూపించుకున్న నోయెల్ టాటా, ఇప్పుడు టాటా గ్రూప్ తదుపరి శతాబ్దపు ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే సంరక్షకుడిగా నిలిచారు.

## ఉద్యోగం చేస్తే సేఫ్ జోన్ లో ఉండిపోతారు రాబర్ట్ కియోసాకి హెచ్చరికం



నిత్యం సోషల్ మీడియాలో పోస్టులు చేస్తూ.. ఆర్థిక విషయాలను ఫాలోవర్స్ తెలి యజేస్తుం టారు ప్రముఖ ఆర్థిక నిపుణుడు, రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి. తాజాగా ఆయన ఉద్యోగ జీవితం పై పోస్ట్ చేశారు. జీవితమంటే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేసి, నెలాఖరులో జీతం తీసుకోవడమేనా అని ప్రశ్నించారు. ఉద్యోగం చేస్తూ సేఫ్ జోన్ లో ఉండిపోతారని అన్నారు. చదువు, తర్వాత ఉద్యోగం, పెళ్లి, పిల్లలు, ఖర్చులు ఇలా ఉద్యోగి జీవితం గడిచిపోతుందని గుర్తు చేశారు. చాలా మంది ఉద్యోగులు తాను అసలు ఎందుకు ఇలా జీవిస్తున్నాను తన జీవితానికి అర్థం ఏమిటని ఆలోచించకపోవచ్చని అన్నారు.కానీ ఒక సమయంలో ఇంతేనా జీవితమని అనిపిస్తుందని అన్నారు. ఎప్పుడైనా మనం చేసే పని మనకి సంతృప్తి ఇవ్వాలని అన్నారు. పెద్ద పెద్ద జీతాలతో ఉద్యోగం చేస్తే ఒకే కాని.. చాలిచాలని జీతాలతో ఉద్యోగం చేస్తే ఎప్పటికైనా ప్రమాదమేనని హెచ్చరించారు. ఆఫీస్ కు వెళ్తున్న.. ఇంటికి వస్తున్న.. నెల కాగానే జీతం వస్తుందని అనుకుంటే.. జీవితంలో ఎదగలేరని అన్నారు. వ్యాపారం చేయడానికి భారీగా డబ్బు అవసరం లేదని.. చిన్న మొత్తం కూడా బిజినెస్ చేయవచ్చని అన్నారు. అయితే నష్టాలొస్తే భయపడొద్దని సూచించారు. ప్రతీ అపజయం ఒక పాఠంగా ఉంటుందన్నారు. తులం బంగారం రూ.2 లక్షలకు చేరుతుందా.. నిపుణులు ఏం చెబుతున్నారు. భయపడి సేఫ్ జోన్ లో జీవిస్తే ఏం సాధించలేమని గుర్తు చేశారు. కియోసాకి ట్వీట్ పై నెటిజన్లు స్పందించారు. చాలా మంది ఆయన వాదనతో ఏకీభవించారు. కానీ.. ఉద్యోగం చేయకపోతే ఇల్లు గడవదు. ఒకవేళ బిజినెస్ చేస్తే నష్టాలు వస్తే కోలుకునే శక్తి కూడా తమ వద్ద లేదని కొంతమంది కామెంట్ చేశారు. కాగా రాబర్ట్ కియోసాకి ఎక్కువ పెట్టుబడులు, స్టాక్ మార్కెట్, బంగారం, వెండి, బిట్ కాయిన్లపై పోస్టులు చేస్తారు. అయితే ఈ మధ్య కాలంలో జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలి, అపజయాలను ఏ విధంగా ఎదుర్కోవాలో వివరిస్తున్నారు. అయితే బంగారం ధర బుల్లిష్ గా ఉన్నట్లు చెబుతున్నారు. బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. అలాగే వెండి, రాగి ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. డబ్బును ఎప్పుడైనా సరైన వేలో పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# వైజాగ్ ట్రాఫిక్ కష్టాలకు చెక్

**కాన్వెంట్ జంక్షన్ నుండి డాక్ ఏరియా వరకు 3.5 కి.మీ ఫ్లైఓవర్**





ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగానికి కీలకమైన విశాఖపట్నం పోర్టు మౌలిక వసతుల ఆధునీకరణకు కేంద్ర ప్రభుత్వం మరో భారీ ఊతాన్ని ఇచ్చింది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆవరణలో సరుకు రవాణాను వేగవంతం చేసేందుకు, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు గానూ రూ. 334.89 కోట్ల అంచనా వ్యయంతో అంతర్గత ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ అధికారిక ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ఆమోదించిన ఈ ప్రాజెక్టును.. మంత్రిత్వ శాఖ కార్యదర్శి నేతృత్వంలోని డెలిగేటెడ్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ క్షుణ్ణంగా అంచనా వేసి పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా కాన్వెంట్ జంక్షన్ నుండి డాక్ ఏరియా వరకు అనుసంధానిస్తూ 3.584 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. విశాఖ పోర్టులో రోడ్డు, రైలు ట్రాఫిక్‌ను పూర్తిగా వేరు చేయడం ఈ ఫ్లైఓవర్ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ప్రస్తుతం పోర్టు ప్రాంగణంలో ఉన్న తొమ్మిది ప్రధాన రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద రోజూ సగటున 18 సార్లు గేట్లు మూసివేస్తుండటంతో.. లారీలు, కార్గో వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి. దీనివల్ల ఇంధన వృథా, వాహనాల నిర్వహణ ఖర్చులు పెరగడంతో పాటు లాజిస్టిక్స్ వేగం మందగిస్తోంది. కొత్త ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి వస్తే ఈ అంతరాయాలన్నీ తొలగిపోయి.. వాహనాలు ఏమాత్రం ఆగకుండా వేగంగా రాకపోకలు సాగించే వీలు కలుగుతుంది. ఏపీలో తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ సేవలు ప్రారంభం.. ఉచిత సేవలకు అర్హులు వీరే.. పిఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ చట్రం కింద ఈ మౌలిక వసతుల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఇది కేవలం ఒక ఫ్లైఓవర్ నిర్మాణం మాత్రమే కాదని, పోర్టు నుంచి రోడ్డు/రైలు మార్గాల ద్వారా సరుకులను వేగంగా బయటకు తరలించే లాస్ట్-మైల్ కనెక్టివిటీని గణనీయంగా పెంచే వ్యూహాత్మక అడుగు అని మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో భాగంగా.. ప్రపంచస్థాయి పోటీతత్వం ఉన్న లాజిస్టిక్స్ రంగాన్ని రూపొందించడంలో విశాఖపట్నం పోర్టు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ాశ్రీంశీ =ఋు ఏపీ నుంచి బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు సూపర్ న్యూస్.. మరో వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ వచ్చేస్తోంది.. ఈ ప్రాజెక్టును పనులు ప్రారంభించిన నాటి నుండి 30 నెలల్లో (రెండున్నర ఏళ్లలో) పూర్తి చేయాలని గడువుగా నిర్ణయించారు. ఈ నిర్మాణంలో భాగమైన అనుబంధ సివిల్, ఎలక్ట్రికల్ పనులు, యుటిలిటీల మార్పిడి, ఐదేళ్లపాటు వాహన పర్యవేక్షణ-నిర్వహణ బాధ్యతలను చేర్చారు. ముఖ్యంగా నిరంతరం రద్దీగా ఉండే కీలకమైన డాక్ ప్రాంతాలలో ప్రస్తుత ఓడరేవు కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు నిర్మాణ ప్రణాళికతో పనులు చేపట్టనున్నారు. రవాణా సమయం తగ్గడం వల్ల విశాఖ పోర్టు ఆధారిత వాణిజ్యంతో పాటు, మొత్తం దక్షిణ భారత సముద్ర రవాణా సామర్థ్యం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. విజయవాడ మెట్రోపై కీలక అప్‌డేట్.. పనులు ఎప్పటి నుంచి ప్రారంభమంటే. దీనికి సంబంధించి తరచుగా అడిగే ప్రశ్నలు 1. ఈ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును ఎవరు నిర్వహించనున్నారు ఈ ప్రాజెక్టుకు కేంద్ర ఓడరేవులు, నౌకాయానం మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ పనులను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ పర్యవేక్షణలో ప్రైవేట్ నిర్మాణ సంస్థల (వీవీఎఫ్-ఎస్‌టీటీ కన్సార్టియం తరహా ఒప్పందాల) ద్వారా చేపట్టనున్నారు. 2. నిర్మాణంలో ఈ ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు ఏ పనులు చేర్చబడ్డాయి కేవలం ఫ్లైఓవర్ మాత్రమే కాకుండా, దీని పరిధిలో ఉన్న సివిల్ మరియు ఎలక్ట్రికల్ పనులు, భూగర్భ/ఉపరితల యుటిలిటీల మార్పిడి (పైప్‌లైన్లు, విద్యుత్ తీగలు మొదలైనవి), ఆధునిక భద్రతా ఏర్పాట్లు మరియు నిర్మాణానంతరం ఐదేళ్లపాటు పర్యవేక్షణ మరియు నిర్వహణ బాధ్యతలను చేర్చారు ప్రజలకు గుడ్ న్యూస్.. తక్కువ ధరకే కందిపప్పు, వంట నూనె. 3. ప్రస్తుతం ఈ మార్గంలో రోజూ ఎన్నిసార్లు లెవెల్ క్రాసింగ్స్ మూసివేస్తున్నారు ఈ మార్గంలో ఉన్న 9 ప్రధాన లెవెల్ క్రాసింగ్స్ వద్ద అధిక రైలు మార్పిడి కారణం రోజుకు సగటున 18 సార్లు గేట్లు మూసివేస్తున్నారు. 4. ఎలివేటెడ్ కారిడార్ రావడం వల్ల పోర్టు ఆధారిత వ్యాపారులకు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది రవాణా వాహనాలు గంటల తరబడి నిలిచిపోకుండా నేరుగా వెళ్తాయి. దీనివల్ల ఇంధన వృథా తగ్గి, వాహనాల నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. సరుకు రవాణా సమయం ఆదా కావడం వల్ల లాజిస్టిక్స్ సామర్థ్యం పెరిగి సముద్ర ఆధారిత ఎగుమతి, దిగుమతి వ్యాపారం గణనీయంగా పుంజుకుంటుంది. 5. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం ఎంతకాలంలో పూర్తి కానుంది నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుండి 30 నెలల (రెండున్నర ఏళ్లు) కాలపరిమితిలో పూర్తి కానుంది.

# హైదరాబాదీ వైబ్ కనిపిస్తుంది!




ఎంసీ హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అమీర్ లోగ్'. రమణారెడ్డి సోమ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాధవి రెడ్డి సోమ నిర్మాత. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సంస్థ ఈ చిత్రాన్ని ఈ నెల 21న విడుదల చేస్తున్నది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రమణారెడ్డి చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'హైదరాబాదీ వైబ్ ఉన్న సినిమా ఇది. ఇక్కడ ప్రజల జీవితానికి ప్రతీకలా ఉంటుంది. ఈ కథలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. హైదరాబాదీ నేటివిటీ అందరిని మెప్పిస్తుంది' అన్నారు. బస్తీలో పుట్టి పెరిగిన తాను..ఓ బస్తీ కథతో తయారైన సినిమాలో నటించడం ఆనందంగా ఉందని హీరో ఎంసీ హరి పేర్కొన్నారు. వేద జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: స్మరణ్‌సాయి, దర్శకత్వం: రమణా రెడ్డి సోమ.



# కర్నల్ వెంకట్‌రెడ్డి కామెడీ

అగ్ర కథానాయకుడు వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి ఓ భారీ వినోదాత్మక మల్టీస్టారర్‌ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. వెంకీ సరసన కీర్తి సురేశ్, కల్యాణ్‌రామ్‌కి జోడీగా కృతి శెట్టి నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. 40ఏండ్ల సినీ ప్రస్థానాన్ని వెంకటేశ్ పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌లో, సన్ గ్లాసెస్, స్కార్ఫ్ ధరించి పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న వెంకటేశ్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఓ స్పోర్ట్ యుటిలిటి వెహికల్ పక్కన నిల్చుని సీరియస్‌గా చూస్తున్న ఆయన లుక్‌ని బట్టి ఇందులో రగ్గడ్ మిలటరీ ఆఫీసర్‌గా వెంకటేశ్ కనిపించబోతున్నారనే విషయం అర్థమవుతున్నది. కౌంటర్ టెర్రరిజం, హోస్టేజ్ నెగోషియేషన్‌లో నిపుణుడైన 'కర్నల్ వెంకట్‌రెడ్డి'గా ఈ పోస్టర్ ద్వారా వెంకటేశ్‌ని పరిచయం చేశారు. వెంకీ, కల్యాణ్‌రామ్ మధ్య ఉండే కెమిస్ట్రీ, కామెడీ సినిమాకు మరింత బలాన్ని చేకూర్చనున్నాయని, హ్యూమర్, ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామాతో సాగే అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైనర్ ఇదని మేకర్స్ చెబుతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, సమర్పణ: సురేశ్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, శ్రీమతి అర్చన.



# పోతురాజు ఆహార్యంలో మేఘాంశ్

రియల్‌స్టార్ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా ఓ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతున్నది. లెల్లా రోహిత్ దర్శకుడు. లెల్లా రాహుల్ నిర్మాత. ఆగస్ట్ 15న శ్రీహరి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సంస్కృతిలో భాగమైన పోతురాజు ఆహార్యంలో ఉన్న మేఘాంశ్ శ్రీహరి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోతురాజు గెటప్‌లో మేఘాంశ్ కనిపిస్తుండగా, అతని నేపథ్యంలో శ్రీహరి కూడా కనిపిస్తుండటం ఈ ఫస్ట్‌లుక్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే 50శాతం ఈ సినిమా షూటింగ్‌ని పూర్తి చేసుకున్నదని, త్వరలోనే టైటిల్ గ్లింప్స్‌ని కూడా విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ఈ గ్లింప్స్ ద్వారా ఈ సినిమాలోని హీరో ప్రపంచాన్ని ఆవిష్కరించనున్నట్టు వారు తెలిపారు.



# తెలంగాణ ప్రేమకథ శనార్తి



'రాజు వెడ్స్ రాంబాయి' ఫేమ్ అఖిల్‌రాజ్, తెలంగాణ జానపద గీతాల ద్వారా పేరు తెచ్చుకున్న నాగదుర్గ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'శనార్తి' శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సంపత్‌నంది టీమ్ వర్క్స్, శ్రీధనలక్ష్మి ప్రొడక్షన్స్ పతాకాలపై కేవీ శ్రీధర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజ్‌గణేష్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన టైటిల్ పోస్టర్ 'ఏ టేల్ ఆఫ్ కల్చర్' అనే ట్యాగ్‌లైన్‌తో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, వేడుకల్ని ప్రతిబింబించేలా ఉంది. అగ్ర దర్శకుడు, చిత్ర నిర్మాతల్లో ఒకరైన సంపత్‌నంది చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'తెలంగాణ పల్లెల్లో ప్రజలు ఆత్మీయంగా పలకరించుకునే సందర్భంలో ఉపయోగించే పదం 'శనార్తి'. ఈ ప్రేమకథకు ఈ పదం అచ్చంగా సరిపోతుంది. అఖిల్‌రాజ్-నాగదుర్గ జోడీ ఈ కథకు బాగా కుదిరారు' అన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, సమర్పణ: ఆదిత్య మూవీస్, దర్శకత్వం: రాజ్‌గణేష్ ఉప్పునూత

# కీర్తి నిజంగా వేరే లెవల్

కీర్తిసురేశ్ తెరపైనే కాదు. రియల్ లైఫ్‌లోనూ షార్ప్‌గా ఉంటారు. తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టడంలో ఆమె శైలి ప్రత్యేకంగా ఉంటుంది. తాజాగా ఆమె నాని హీరోగా నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో భాగమైంది. ఆ సినిమాలోని ఓ ప్రత్యేక గీతంలో కీర్తి సురేశ్ నర్తించింది. ఈ విషయంపై ఓ యువతి.. అవకాశాలు లేక ఐటమ్ సాంగ్ చేసిందంటూ కీర్తి సురేశ్‌ని విమర్శిస్తూ తన ఇన్‌స్టాలో ఓ వీడియోని షేర్ చేసింది. పైగా 'ది ప్యారడైజ్' సినిమాను కన్నడ సినిమాగా ఆమె ఆ వీడియోలో పేర్కొన్నది. ఈ విమర్శపై కీర్తి సురేశ్ కూల్‌గా తనదైన శైలిలో సమాధానమిచ్చింది. 'ది ప్యారడైజ్'ని కన్నడ సినిమా అనడంపై 'వేరే లెవల్..' అంటూ కీర్తి సైటైర్ విసిరింది. 'చిన్న కరెక్షన్.. నాని నటిస్తున్న తెలుగు సిని మా.. కన్నడ సినిమా కాదు' అంటూ కౌంటరిచ్చింది. అంతే.. సరిగ్గా చెప్పావ్ అన్నట్టుగా పలువురు నెటిజన్లు కీర్తి సురేశ్‌ని అభినందిస్తూ కామెంట్లు పెడుతున్నారు.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314